లోకంతీరు
కొన్నింటిని ఓర్చుకో
కొందరిని చూసి నేర్చుకో
ఎంత మనవాళ్లు అనుకున్నా
ఎవరు ఏ క్షణం ఎలా
మారిపోతారో ఎవరికీ
తెలియదు కదా..!

నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 87 సోమవారం, డిసెంబర్ 22, 2025 , పేజీలు - 12 వెల : 2/-

# ఇవాళ్టి వరకూ ఒక కథ
# రేపటి నుంచి మరో కథ

**హైదరాబాద్, డిసెంబరు 21 :** సమైక్యాంధ్రలో మహబూబ్‌నగర్ జిల్లా వివక్షకు గురైందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సమైక్యాంధ్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మహబూబ్‌నగర్ ప్రాజెక్టుకు ద్రోహం చేశాయని ధ్వజమెత్తారు. తెలంగాణ నదీ జలాలకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని వ్యాఖ్యానించారు. తెలంగాణపై ఆర్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు మరో ఉద్యమం చేపడదామని పిలుపునిచ్చారు.ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ విస్త ృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కేసీఆర్.ఈ సమావేశంలో పాలమూరుకు జరిగిన ద్రోహంపైనే చర్చించామని అన్నారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, 20 ఏళ్లు పాలించిన టీడీపీ.. మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేశాయని ఆరోపించారు. మహబూబ్‌నగర్‌లో క ృష్ణా? నది 300 కిలోమీటర్లు ప్రవహిస్తోందని వివరించారు. 174 టీఎంసీలు మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులకు రావాల్సి ఉందని తెలిపారు. విభజనతో మహబూబ్‌నగర్‌కు చాలా నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రతిపాదిత ప్రాజెక్టులను మార్చొద్దని లో స్పష్టంగా ఉందని తెలిపారు. ఈ విషయంపై బ్రిజేష్ ట్రైబ్యునల్‌కి కూడా అనేకసార్లు విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు కేసీఆర్.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీని అసెంబ్లీ వేదికగా ప్రశంసించామని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచానని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ కిట్ పథకాన్ని కూడా కాంగ్రెస్ సర్కార్ ఎందుకు నిలిపివేసిందని నిలదీశారు. బస్తీ దవాఖానాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రైతులను రాచి రంపాన పెడుతోందని మండిపడ్డారు. రైతులకు నీళ్లు ఇచ్చే చెక్ డ్యామ్‌లను పేల్చివేయడం దారుణమని వాపోయారు. తాము అధికారంలోకి వచ్చాక కూల్చినవాళ్లు



పాతాళంలో ఉన్నా పట్టుకువస్తామని హెచ్చరించారు కేసీఆర్.తమ హయా ంలో పాలమూరు, నల్లగొండ జిల్లాలను అదుతేంగా తీర్చిదిద్దామని వ్యాఖ్యానించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పడావు పెట్టారు? అని ప్రశ్నించారు. ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని.. ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై మండల, జిల్లాస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తా మని చెప్పుకొ చ్చారు. క ృష్ణా జలాల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆవేశ ంగా ఉన్నా రని అన్నారు. ప్రతిపక్షంగా మన బాధ్య తను నిర్వహి ద్దామని పిలుపునిచ్చారు. మరో 20 రోజుల్లో పాలమూరులో భారీ బహిరంగ సభ పెడతామని కేసీఆర్ పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాలో బహిరంగ సభలు నిర్వహించి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన నిర?యించారు. 'తెలంగాణ తెచ్చిన పార్టీగా మౌనంగా ఉండేది లేదు' అని చెప్పడం ద్వారా కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రాజెక్టుల విషయంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రధానాంశంగా తీసుకుని ప్రజా క్షేత్రంలోకి వెళ్తామన్నారు.

# అందుకే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా

**జనగామ, డిసెంబరు 21 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (ఆదివారం) తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. కేటీఆర్‌కు అహంబావం ఎక్కువ అని విమర్శలు చేశారు. కేటీఆర్ మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన తన గురించి అభ్యం తరకరంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ కంటే తాను వయసులో రెండేళ్లు పెద్దవాడినని ప్రస్తావించారు. కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రి చేస్తే...తాను 14ఏళ్లు మంత్రిగా పనిచేశానని గుర్తుచేశారు. ఘనపూర్ ప్రజలను అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబం అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకున్నారని ఆరోపణలు చేశారు.'ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక సర్పంచులను గెలుచుకున్నా. నియోజకవర్గంలో 1,25,000 ఓట్లు వచ్చాయి. గతంలో కంటే ఎక్కువ బలపడ్డాం. అధికారం శాశ్వతం కాదు.. అవకాశం వచ్చినప్పుడు నిజాయితీగా పని చేస్తే ప్రజలు గుర్తు పెట్టకుంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున మన సర్పంచులు సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి. నేను మాట ఇచ్చిన మాట ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులకు ప్రతీ గ్రామానికి రూ.10 లక్షలు నిధులు ఇస్తాను. మీరు నిజాయితీగా, నీతిగా, ఎక్కడ అవినీతి లేకుండా పని చేయాలి. బీఆర్ఎస్‌కు పెద్ద గ్రామాల్లో ఉనికి లేకుండా పోయింది.నేను నియోజకవర్గంలో గెలిచినా కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. నియోజకవర్గం అభివృద్ధి కోసం నేను బీఆర్ఎస్ తరపున గెలిచినా కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాను. అనేక సంవత్సరాలు పార్టీ ఫిరాయింపులు జరుగుతున్న ఎంత మంది అనర్హతకు లోనయ్యారు. కేటీఆర్ సిగ్గు లేని మాటలు మాట్లాడుతున్నారు. నియోజకవర్గం అభివృద్ధికి రూ.1400 కోట్లు నిధులు తెచ్చాను.




# పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు నిష్పాక్షికతే నైతిక పునాది

**హైదరాబాద్ :** పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు నిష్పాక్షికతే నైతిక పునాది అని, వికసిత్ భారత్-2047 లక్ష్యానికి నైతికత, వినూత్న ఆలోచనలు, ప్రజల పట్ల సానుకూల దృక్పథం కలిగిన సివిల్ సర్వెంట్లు అవసరమని ఉపరా ష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. సుపరిపాలనలో ప్రభుత్వ సంస్థలు, వ్యవస్థలను నడిపించే వ్యక్తుల నైతికత అత్యంత నిర్ణయాత్మకమని తెలిపారు. దేశసేవ చేసేందుకు నైతిక విలువలు కలిగిన వ్యక్తులను ఎంపిక చేసే బాధ్యత రాజ్యాంగబద్ధ సంస్థలైన పీఎస్సీలపై ఉందని ఆయన తెలిపారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 2 రోజుల పాటు జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల 26వ జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పారదర్శకత, రహస్య మూల్యాంకనం : దేశ భవిష్యత్తును నిర్ణయించే వ్యక్తులతో కూడిన సమావేశమే ఈ సదస్సని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిష్పక్షపాతంగా జరగాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, రహస్య మూల్యాంకనం వంటి విధానాలతో పక్షపాత ధోరణులను నివారించవచ్చని, నియామకాల్లో ఎస్టీ, ఎస్సీ సామాజికవర్గాలకు సమన్యాయం జరగాలని, యూపీఎస్సీ నియామక విధానంపై ఇప్పటికే విదేశాల్లోని నియామక సంస్థలు ఆరా తీస్తున్నాయని తెలిపారు. అంతగా ఆ సంస్థ పరపతి సాధించిందని గుర్తు చేశారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్మాణాత్మక పద్ధతులు : సుపరిపాలన పునాదులను బలోపేతం చేసేలా వికసిత్, ఆత్మనిర్భర్ దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణంలో పీఎస్సీలు కీలక పాత్ర పోషించాలని సీపీ రాధాకృష్ణన్ కోరారు. సామాజిక సమ్మిళితం, డిజిటల్ , వాతావరణ మార్పులపై కార్యాచరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక సంస్క రణల అమలు వంటి కీలక బాధ్యతలు నూతనంగా ఎంపిక అవుతున్న అధికారులపై ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పోటీ పరీక్షల్లో అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదని స్పష్టం చేశారు.




# బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం

**న్యూ ఢిల్లీ :** దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లాదేశీయులు భారత్‌లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రె స్‌పై విరుచు కుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికా రంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగడ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మిం చతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 'ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్' 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడి నప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు."అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ( కాంగ్రెస్ పాలనలో) అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. అప్పుడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు తెచ్చుకోండి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్ చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగిస్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి."




# వామ్మో చంపేస్తున్న చలిపులి

**హైదరాబాద్** తెలుగు రాష్ట్రాల్లో చలిపులి ప్రజలను గజగజ వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు భారీ స్థాయిలో పడిపోవడంతో చలికి జనం వణికిపోతు న్నారు. రాత్రి, ఉదయం టెంపరేచర్ ఊహించని రీతిలో తగ్గిపోతుంది. దీంతో చలి దెబ్బకు ఈ సమయాల్లో జనం బయ టకు రావాలంటే భయపడుతున్నారు. అవస రమైతే తప్ప చలి నుంచి తప్పించు కునేందుకు ఎవరూ బయటకు రావడం లేదు. దీంతో ఉదయం వేళల్లో రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉష్ణో?గ్రతలు ఒక్కసారి గా పడిపోగా.. తెలంగాణలోనూ అదే తరహా పరిస్థితి నెలకున్నాయి. రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో చరిత్రలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ఉష్ణో?గ్రతలు దిగజారాయి. ప్రజలు చలికి వణికిపోతున్నారు.ఈ మేరకు అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు చలి ప్రభావానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించింది.

# సోనియా గాంధీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

**న్యూ ఢిల్లీ** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధికి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ పేరుతో రూపొందించిన డాక్యుమెంట్ పుస్తకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీకి వచ్చి స్వయంగా మీకు అందించారు. ఆ సమయంలో 2 సంవత్సరాల పాలనలో ప్రభుత్వ పనితీరు, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న దూరదృష్టిని అభినందించినట్లు, తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు ప్రకటించారు. కానీ, 2023 లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జరుగుతున్న సమయంలో 17 సెప్టెంబర్, 2023 న హైదరాబాద్ నగర శివారులోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభకు విచ్చేసిన మీరు, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అభయహస్తం పేరిట కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను ఆవిష్కరించడమే కాకుండా స్వయంగా 6 గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ప్రకటించారు.అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచి, అధికారం చేపట్టి 2 సంవత్సరాల పాలన పూర్తి చేసుకుంది. ఈ 2 సంవత్సరాల కాలంలో ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు మీరు, మీ కుటుంబ సభ్యులైన రాహుల్ గాంధీ, శ్రీమతి ప్రియాంక గాంధీతో పాటు మీ పార్టీ.. మేనిఫెస్టో అమలు గురించి కానీ, మీరు స్వయంగా ప్రకటించిన 6 గ్యారంటీల అమలు గురించి కానీ ఏనాడైనా తెలుసుకోవడానికి ప్రయత్నించారా? కనీసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిమ్మల్ని కలిసిన సమయంలోనైనా వీటి అమలు గురించి అడిగి తెలుసుకున్నారా? 2 సంవత్సరాల పాలన పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి మీరు అభినందించారు.



# కవిత గురించి కేసీఆర్ ఏం వివరణ ఇస్తారో చూద్దాం

**హైదరాబాద్, డిసెంబర్ 21:** కేసీఆర్, హరీష్ రావు చేసిన తప్పిదాల వల్లే తెలంగాణ రాష్ట్రంలో నదీజలాల సమస్యలు ఉత్పన్నమైనాయని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. వృథా ప్రాజెక్టుల కోసం కేసీఆర్ అనవసరపు ఖర్చు చేశారని ఆరోపిం చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతో షమేనన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఆయన కుమార్తె కల్వకుంట్ల కవిత గురించి కేసీఆర్ ఏం వివర ణ ఇస్తారో చూద్దామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో గతంలో చేసిన అప్పులపై కేసీఆర్ ఏం సంజా యిషీ ఇస్తారో వేచి చూద్దామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటు ందని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో తాము 70 శాతం గెలిచామని పేర్కొన్నారు. ఇక బీఆర్ఎస్ ఎక్కడుంది? అంటూ ఆయన ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై నిప్పులు చెరిగారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి తెలంగాణకి ఏమైనా ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మీ12 ఏళ్ల పాలనపై.. తెలం గాణలో రెండేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.రాష్ట్ర అభివృద్ధికి కిషన్ రెడ్డి మోకాలు అడ్డు పెడుతున్నారంటూ మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకున్నారని విమర్శించారు. సోనియా గాంధీ ఇచ్చిన హామీల్లో మెజార్టీ అంశాలను ఇప్పటికే తాము నెరవేర్చామని ఆయన స్పష్టం చేశారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో సీపీ సజ్జనార్ సంచలన నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబర్ 21:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి స్థాయి ఛార్జిషీట్‌కు సిట్ చీఫ్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆదేశించారు. ఆదివారం బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్‌లో సిట్ అధికా రులతో ఆయన సమావేశమయ్యా రు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. ఈ కేసు సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. ఈ నేపథ్యంలో అందరూ జవాబుదారితనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.మరో వైపు ఈ కేసులో కీలకంగా ఉన్న ప్రభాకర్ రావును గత 10 రోజులుగా కస్టోడియల్ విచారణలో ఉన్నారు. ఈ విచారణలో ఆయన నుంచి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు సిట్ అధికారులు ఇప్పటికే గుర్తించారు. తొలుత ఛార్జిషీట్ వేసి.. అనంతరం కేసుతో సంబంధమున్న వారందరిని విచారించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయ నాయకులతో పాటు ఉన్నతాధికారులను సైతం విచారించేందుకు సిట్ తగిన ఏర్పాట్లు చేస్తోంది.ఈ కేసులో నిందితుడు ప్రభాకర్ రావును సిట్ చీఫ్ ప్రభాకర్ రావు విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసులో ఇప్పటి వరకు నిందితులను ఏసీపీ, డీసీపీ, జాయింట్ సీపీ స్థాయి అధికారులు మాత్రమే విచారించారు. కమిషనర్ స్థాయిలో అధికారి.. నిందితుడిని విచారించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.



# రామడుగు మండలంలో హత్య కేసు ఛేదన ఐదుగురు నిందితుల అరెస్ట్




కరీంనగర్ :రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గాదె అంజయ్య (36) అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో తండ్రి, భార్యే సుపారీ ఇచ్చి అంజయ్యను హత్య చేయించినట్లు విచారణలో తేలింది. ఈ దారుణానికి పాల్పడిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**ఘటన వివరాలు:**

పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మీపూర్ నివాసి గాదె లచ్చయ్య (63) తన కోడలు శిరీషతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. 2017లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన అంజయ్య, 2019లో తిరిగి వచ్చిన తర్వాత తండ్రి, భార్యల మధ్య ఉన్న సంబంధాన్ని చూసి వారిని మందలించాడు. దీనితో తమ సాన్నిహిత్యానికి అడ్డుగా ఉన్న అంజయ్యను వదిలించుకోవాలని తండ్రి, భార్య పథకం వేశారు.

**రూ. 3 లక్షలకు సుపారీ:**

నేరుగా చంపితే అనుమానం వస్తుందని భావించిన లచ్చయ్య, అదే గ్రామానికి చెందిన కొలిపాక రవి సహాయంతో సుపారీ గ్యాంగ్‌ను సంప్రదించాడు. రవి తన బంధువైన ఉప్పరపల్లి కోటేశ్వర్, అతని స్నేహితుడు మహమ్మద్ అబ్రార్‌లకు అంజయ్యను చంపేందుకు రూ. 3 లక్షల ఒప్పందం కుదుర్చుకున్నాడు. అంజయ్యతో స్నేహం పెంచుకున్న కోటేశ్వర్, అబ్రార్‌లు గత కొన్ని రోజులుగా అతనితో కలిసి మద్యం సేవించేవారు.

**పథకం ప్రకారం హత్య:**

ఈ నెల 02వ తేదీన మద్యం తాగుదామని అంజయ్యను ఊరి చివర కెనాల్ సమీపంలోకి పిలిచారు. అక్కడ అతనికి అమితంగా మద్యం తాగించి, మత్తులోకి జారుకున్న తర్వాత కోటేశ్వర్ గొంతు నులమగా, అబ్రార్ చేతులు పట్టుకుని అంజయ్యను హతమార్చారు. నిందితుడు రవి దగ్గరుండి ఈ విషయాన్ని లచ్చయ్యకు చేరవేశాడు. సాక్ష్యాలను మరుగుపరచడానికి చీకటి పడిన తర్వాత మృతదేహాన్ని %ఆ%-8 కెనాల్‌లోకి తోసేశారు.

**పోలీసుల దర్యాప్తు:**

తేదీ 05-12-2025న కాలువలో శవం దొరకడంతో, ప్రమాదవశాత్తు పడి చనిపోయాడని నమ్మించేందుకు నిందితులు ప్రయత్నించారు. అయితే, పోలీసుల లోతైన విచారణలో లచ్చయ్య, శిరీషల ప్రవర్తనపై అనుమానం రావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజం బయటపడింది.

**అరెస్టయిన నిందితులు:**

గాదె లచ్చయ్య (మృతుడి తండ్రి)
గాదె శిరీష (మృతుడి భార్య)
ఉప్పరపల్లి కోటేశ్వర్ (సుపారీ హంతకుడు)
మహమ్మద్ అబ్రార్ (సుపారీ హంతకుడు)
కొలిపాక రవి (మధ్యవర్తి)

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

నేరానికి ఉపయోగించిన ఫోన్లు మరియు బైక్ నిందితుల వద్ద నుండి సుమారు రూ. 40,000/- నగదు (మిగతా మొత్తం రికవరీ చేయాల్సి ఉంది). కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు




చర్య: ప్రతినిధి కుకునూరు :కుక్కునూరు : వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టిన రోజు వేడుకలను ఆ పార్టీ కుక్కునూరు మండల కమిటీ అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు కుక్కునూరు మండలం నలు మూలల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.తొలుత లంకాలపల్లి నుంచి కుక్కునూరు మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక చర్చి హాస్టల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైకాపా పోలవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తెల్లం.బాలరాజు పాల్గొన్నారు.కాగా కొద్దిసేపు కార్యకర్తలతో పార్టీ బలోపేతం పై,రాబోయే స్థానిక ఎన్నికలు తదితర అంశాల పై ప్రసంగించారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మభ్యపెడుతున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అట్టర్ ఫ్లాప్ చేసిందని ఆయన తెలి పారు.రాబోయే రోజుల్లో ప్రజలే కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించుతారని బాలరాజు విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు వైఎస్సార్సీపీ తోనే పూర్తి న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. వేడుకల్లో వైకాపా కుక్కునూరు మండల కన్వీనర్ తాండ్ర.రాజేష్, సర్పంచ్ రావు. మీనా పార్టీ నాయకులు రావు. వినోద్, కుచ్చర్లపాటి.కృష్ణంరాజు, కుచ్చర్లపాటి. నరసింహరాజు,పరవ.రామిరెడ్డి, చిలకా. భానుప్రసాద్,చంటినాయుడు, నవీన్ వర్మ, రామిరెడ్డి,అల్లేశ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన పలువురు సర్పంచులు




చర్య:- మానకొండూర్ :త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలం జూగుండ్ల సర్పంచ్ పురం శ్వేత, ఉప సర్పంచ్ దాది సంపత్, గన్నేరువరం మండలం హన్మాజీపల్లి సర్పంచ్ నందికొండ అంజిరెడ్డి, మానకొండూర్ మండలం వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, మానకొండూర్ మాజీ సర్పంచ్ రొడ్డ పృథ్వీ,బీఆర్ఎస్ వెల్ది గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మడ్డి చంద్రయ్య తదితరులకు ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి అనేక మంది సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతూ ముందుకు వస్తున్నారన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారంతా ప్రభుత్వ పథకాలను పేదలకు చేరువయ్యేలా చూడాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలి సికట్టుగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మానకొడూర్,గన్నేరువరం మండలాల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి,శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్, కె.ఎల్లారెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్, కరుణాకర్ రెడ్డి, రాజయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి సరేష్, ఎండీ ఇర్ఫాన్,కొత్తకొండ శంకర్, కోండ్ర సురేష్, ఎర్రోళ్ల కవిత, మహమూద్, బషీర్, శ్రీకాంత్, ఆసిఫ్, రాకేష్, సుమన్, వినోద్, అశోక్, బక్కారెడ్డి, రుద్రవరం సాయి కుమార్, ముష్కం రాజు కుమార్ మాంకాళి కృష్ణవేణి, జేరిపోతుల సతీష్, రుద్రవరం స్వరూప, ఎల్ల కనుకా రెడ్డి చల్లూరి విశ్వనాథం, నలువాల రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్, నలువాల ప్రభాకర్ రావు, నలువాల గోపాల్ రావు, శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, ఎనగంటి భావనారుషి, కోల వీరేశం, మాజీ ఉప సర్పంచ్ నలువాల రవీందర్ రావు, నలువాల కనుకయ్య, ఎనగంటి శ్రీకాంత్, మునిగాల లక్ష్మీరాజం, చింతల సత్యనారాయణ, తాళ్లపల్లి సంపత్, తాళ్లపల్లి శ్రీనివాస్, తొడుపునూరి వీరేశం, కోల వీరేశం, గంప చంద్రమౌళి, మద్ది పర్షరాములు, మద్ది చంద్రయ్య, మడికంటి విక్రమ్, శ్రీనివాస్, గూటం అనిల్ రెడ్డి, అనపురం శ్రీనివాస్,ఆరెపల్లి రవి, శివ, పర్షపల్లి కనుకయ్య, అంతగిరి ఫణీంద్ర, రామగిరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీని అవమానపరిచిన మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి

● రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



చర్య, పాల్వంచ :మంత్రి పొంగులేటి ఆదేశాలతో పాల్వంచలో కాంగ్రెస్ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. భారతదేశానికి అహింసా సిద్ధాంతంతో స్వాతంత్ర్యం సముపార్జించి పెట్టిన మహాత్ముడు జాతిపిత మహాత్మా గాంధీ పేర గ్రామీణ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గపు చర్య అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ టీపీసీసీ, డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో పాల్వంచలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. గాంధీజీ చిత్రపటాలు చేత పూని విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజల బతుకుతెరువు కోసం గత 20 సంవత్సరాలుగా శ్రీమతి సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో 100 రోజుల ఉపాధి హామీ అందేలా చట్టాలు చేపట్టిందన్నారు.కేంద్రంలో మోడీ, అమిత్ షా ల నేతృత్వంలోనే బిజెపి ప్రభుత్వం అధికార మదంతో గాంధీ పేరును తొలగించి యావత్ భారత ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించకుండా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని కొత్వాల హెచ్చరించారు. ఈ కార్యక్రమాని కి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ అధ్యక్షత వహించగా, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కిన్నెరసాని సర్పంచ్ వజ్జా రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, పాకాలపాటి వెంకటాచారి, గంగిరెడ్డి భవన సుందర్ రెడ్డి,కట్ల సోమయ్య, ఎస్.కె చాంద్ పాషా మాలోత్ కోటి నాయక్, కటుకూరి శేఖర్, డిష్ నాగేశ్వరరావు, అడేపు చిన్న వెంకటరామయ్య, అజ్మీర జగదీష్, తేజావత్ కిషోర్, సాంబయ్య, వై వెంకటేశ్వరరావు, బ్యాంక్ చారి,అనాపి శ్రీను, ఎస్ కె బాషా, సంగెం చారి, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో బిఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ




చర్య: వైరా :తల్లాడ మండలం అన్నారుగూడెంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గొర్ల ప్రభాకర్ అఖండ విజయం సాధించిన సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహణ అత్యధిక మంది ప్రజానీకంతో కోలాట నృత్యాలతో డప్పు వాయిద్యాలతో ఈ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో కని విని ఎరగని రీతిలో ఈ మహా ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ పరిసర ప్రాంత ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సండ్ర వెంకట వీరయ్య అభిమానులు, దొడ్డ శ్రీనివాసరావు అనుచరులు. అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



చర్య:- కరీంనగర్ :కరీంనగర్ రూరల్, తేదీ 20.12.2025 రోజున దుర్శేడ్ గ్రామంలోని గోపాల్ పూర్ రోడ్ దగ్గరలో మిట్టపల్లి రత్నా వెంకటేశం, 59 సం, అను మహిళ నడుచు కుంటూ వెళ్లుచుండగా గుర్తు తెలియని వాహనం అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టగా బలమైన గాయాలు తగలగా అట్టి మహిళను చల్మెడ హాస్పిటల్ నందు అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మరణించినది, తన భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు

# ఫిట్‌నెస్‌కు సైక్లింగ్ ఉత్తమ మార్గం : జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి



చర్య, భద్రాద్రి కొత్తగూడెం :కేంద్ర ప్రభుత్వం మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అమలవుతున్న ఫిట్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో "ఫిట్ ఇండియా సన్‌డే సైక్లింగ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణంలో సన్‌డే సైక్లింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా విజయవంతం చేశారని అన్నారు.సైక్లింగ్ వంటి శారీరక వ్యాయామాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ప్రజల్లో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించడం, అలాగే ఫిట్ ఇండియా మిషన్‌లో భాగంగా సైక్లింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, సైక్లింగ్ అసోసియేషన్ సెక్రటరీ బీవీజీ కృష్ణ, నాగేశ్వర్ రావు, ఉదయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు కవిత, శైలజ, కాంచనపల్లి స్పోర్ట్స్ స్కూల్ హెడ్‌మాస్టర్, తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# జాగృతిలో చేరిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ మండల సీనియర్ నాయకుడు



చర్య :- కరీంనగర్ :కరీంనగర్ లోని జాగృతి కార్యాలయం లో కరీంనగర్ మండల ఇంచార్జ్ జంగ అపర్ణ సాగర్ ల ఆధ్వర్యంలో కరీంనగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మగ్రి అంజనేయులు, దాసరి అంజలి, పుల్లూరి శ్యామల, కారుపాకల శ్రీలత, బీస లక్ష్మీ లు ఈరోజు జాగృతిలో చేరినవారికి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ వారికి జాగృతి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ జాగృతి అధినేత్రి కవితక్క నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక సమస్యల మీద పోరాటం కొనసాగుతుంది అని వారు అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా జాగృతి పనిచేస్తుందని వారు అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని అందుకే కాంగ్రెస్ పార్టీ మీదా ప్రజలకు విశ్వాసం పోయిన కారణంగా నాయకులు కాంగ్రెస్ పార్టీని విడి జాగృతిలో చేరుతున్నారని 2029లో తెలంగాణ రాష్ట్రానికి కవితక్క గారు నాయకత్వం వహించడం ఖాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాగృతి ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, చంటి శ్రీనివాస్, అధికార విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, యువజన నాయకులు హుస్సాబాద్ రాజ్ కుమార్, జిల్లా నాయకులు బసవేణి రాజేందర్ తదితరులు ఉన్నారు.

# షార్ట్ ఫిలిమ్ నిర్మాత మండలి అధ్యక్షులుగా కొమ్ము కుమార్ యాదవ్



చర్య,పెద్దపల్లి:తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా కొమ్ము కుమార్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొమ్ము కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న నిర్మాతలందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చి కళాకారులలో ఐక్యతను పెంపొందిస్తామని తెలిపారు. అలాగే సమాజానికి మేలు చేసే సందేశాత్మక షార్ట్ ఫిలింలను నిర్మించి, జిల్లా లోని ప్రతిభావంతమైన కళాకారులకు సినిమాల్లో అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మడి అశోక్ కుమార్,ఉపాధ్యక్షులు కలర్ సత్తన్న,ప్రధాన కార్యదర్శి కనవేణి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనపర్తి శ్రీనివాస్,ట్రెజరర్ కాంతాల చిరంజీవి రెడ్డి,కుమారస్వామి, గోవర్ధన్, వేముల అశోక్, చెలిమెల అంజన్న, గొట్టె మహేష్, మేకల శ్రీకాంత్, సంపత్ ఊదరి, బదికల గణేష్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

నిజాలు నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

సోమవారం,
డిసెంబర్ 22, 2025



## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మంగపేట గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గారు..



పెద్దపల్లి : చర్చ ప్రతినిధి :పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి మరియు గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు గారు చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామ నూతనంగా ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ గారు, ఉపసర్పంచ్ గోపాల్ మరియు వార్డు సభ్యులు శ్రీనివాస్, రాజు గార్లతో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి శివపల్లి గ్రామంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..అనంతరం పెద్దపల్లి జిల్లా జాగృతి జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గూడెపు కిరణ్ గారు బి.ఆర్.ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి యోగ, ధ్యానం చేయాలి కమల శివ సాయి వెల్లడి



పెద్దపల్లి : చర్చ ప్రతినిధి :మహిళలు ఎన్నో మానసిక సమస్యలతో అనారోగ్యంతో సమస్యలను ఎదుర్కొంటారు. కాబట్టి ఇకపై అలాంటి సమస్యలను ఎదుర్కొనకుండా ఒక మంచి ఉద్దేశంతో మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనీ ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఆదివారం శివ సాయి గ్రూప్ సభ్యులకు ధ్యానం పై అవగాహన కల్పించారు శివసాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ జామల్ల మల్లారెడ్డి ఆదేశాలను పాటిస్తూ డైరెక్టర్ శ్రీమతి నాగుల కమల ఆధ్వర్యంలో స్థానిక పెద్దపల్లి బ్రాంచ్ శివసాయిఆఫీస్ లోయోగా శిక్షణ మరియు ధ్యానంపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యోగ గురువులు పులకంటి సుజాత శివ సాయి ఎంప్లాయిస్ అందరికీ మెడిటేషన్ మరియు ప్రాణామాయాలు పై శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో షేర్ హోల్డర్ నాగుల శ్రీధర్ గారు. బ్రాంచ్ మేనేజర్ దూడ సాయిప్రియ పాల్గొన్నారు యోగా ద్వారా అనేక సమస్యల నుండి మాకు ఉపాశవనం దొరికిందని మహిళలు వెల్లడించారుద

## వైయస్ జగన్ జన్మదిన వేడుకలు





చర్చ:వైరా :వైరా లో మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, అంతకు ముందు వైరా రింగ్ రోడ్ నుండి శాంతినగర్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆత్మకూరి ప్రశాంత్, షేక్ లైక్ ఉద్దీన్,ఓర్సుకోటేశ్వరరావు,షేక్ యాసిన్, షేక్ సాదిక్,ధరావత్ రవి, షేక్ ఆశ్రిఫ్, పార్శ రామకృష్ణ ధర్నా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గ్రంథాలయం నాకు జీవితాన్ని ఇచ్చింది నిరుపేదలకు దేవాలయం



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు గత కొద్ది సంవత్సరాలుగా చదివి గత సంవత్సరం సింగరేణిలో ఉద్యోగం సాధించిన భూక్య రవి ప్రస్తుతం సింగరేణి హెడ్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా వర్క్ చేయుచున్నారు , వారికి నిన్న వెళ్ళబడిన గ్రూప్ 3 ఫలితాలలో సీనియర్ ఆడిటర్ గా సెలెక్ట్ అయిన వీరికి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మరియు గ్రంథాలయ కార్యదర్శి గ్రంథపాలకురాలు జి మణిమృదుల శుభాకాంక్షలు రవి మాట్లాడుతూ గ్రంథాలయం తనకి జీవితాన్ని ఇచ్చిందని గత నాలుగు సంవత్సరాలుగా కష్టపడి చదువుతూ సింగరేణిలో జాబు సంపాదించాను అది ఆదర్శంగా తీసుకొని పార్ట్ టైం లో గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం సాధించానని నాలాంటి నిరుపేదలకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని చేసిన సేవను మరువలేనని కృతజ్ఞతలు తెలిపారు

## సింగరేణి క్వార్టర్స్ లలో కోతుల మరియు కుక్కల స్వైర విహారం




చర్చ, సింగరేణి : కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి ప్రాంతంలో గల క్వార్టర్స్ నందు కోతులు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. డ్యూటీలకు వెళు తున్న కార్మికులపై మరియు కార్మికుల పిల్లలపై దాడి చేస్తూ నిరంతరం భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో వాటి సంఖ్య విపరీతంగా పెరిగిపోయి ఎలక్ట్రికల్ స్ట్రీట్ లైట్స్ మరియు సర్వీస్ వైర్స్ తెంపి వేస్తున్నాయి. తద్వారా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కు కూడా పని భారం పెరిగి కార్మికులకు కూడా పవర్ సప్లై ఆగిపోవడం జరుగుతూ ఉన్నది మరియు క్వార్టర్లలోకి దూరి విలువైన సామాగ్రిని ధ్వంసం చేస్తున్నాయి. మెయిన్ హాస్పిటల్ నర్సస్ కోటర్స్ నందు డ్యూటీకి వెళ్తున్న నర్సులు మరియు కార్మికులపై దాడి చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. దీనిపైన ఇదివరకు కంప్లైంట్ చేసి ఉన్నాము ఇప్పుడు మరల వాటి యొక్క బెడద పెరిగిపోయి నిత్యం కార్మికులపై దాడి చేస్తూ ఇటు సంస్థకు మరియు కార్మికులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. కావున సింగరేణి యాజమాన్యం దీనిపై ద ృష్టి సారించి తగు చర్యలు తీసుకోగలరని హెచ్ఎం ఎస్ యూనియన్ ద్వారా విజ్ఞప్తి చేసుకుంటున్నారు

## క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వకారణం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : క్రీడాకారులు సాధించిన పథకాలు విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇటీవల కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జిల్లా క్రీడాకారులను ఘనంగా అభినందించారు. పాల్వంచ మినీ స్టేడియంలో నిరంతరం సాధన చేస్తూ చాంపియన్‌షిప్ స్థాయి విజయాలు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈచాంపియన్‌షిప్‌లో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించడం ప్రత్యేకంగా హర్షణీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ శ్వేతతో పాటు విజయం సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అథ్లెటిక్స్‌లో క్రీడాకారులను శిక్షణనిచ్చి తీర్చిదిద్దుతున్న అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, సెక్రటరీ మహిధర్‌లకు కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గిరిజన విద్యార్థినుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీస్తూ వారికి సరైన మార్గనిర్దేశం అందిస్తున్న అధ్యాపకులు, అధికారుల కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు. వారి నిరంతర కృషి ఫలితంగానే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ టెన్నిస్ రాష్ట్రస్థాయి మీట్‌లో పాల్గొన్న క్రీడాకారులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపించడం భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలకు దారితీస్తుందని అన్నారు. టెన్నిస్ సీనియర్ ప్లేయర్ అన్నం వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమని పేర్కొంటూ కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి, విద్యార్థులు, క్రీడాకారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ మాల్స్ లో ఆరోగ్య రక్షణ కరువు

- కనుమరుగైన పేస్ట్ మేనేజ్ మెంట్
- కళ్ళున్నా చూడలేని ఫుడ్ ఇన్స్ పెక్టర్స్



చర్చ, జగిత్యాల : ఆహార పదార్థాలను నిల్వవుంచే వ్యాపార సముదాయాలు, షాపింగ్ మాల్స్ వంటి వాటితోపాటు మరెన్నో వ్యాపార సంస్థల్లో పాటించాల్సిన ఇంటిగ్రేటెడ్ పేస్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ను జగిత్యాల లోని మెజారిటీ వ్యాపార సంస్థలు, షాపింగ్ మాల్స్ చేయించకుండానే బిజినెస్ చేస్తున్నా ఆహార కల్తీ నిరోధక విభాగం అధికారులు కళ్లున్నా చూడలేని స్థితికి చేరారన్న యదార్థమిది. జగిత్యాల పట్టణంతోపాటు పరిసరాల ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్ మొదలు అనేక వ్యాపార సంస్థలు నెలకొన్నాయి. వీటి ఏర్పాటు సమయంలోనే ఆయా వ్యాపార సంస్థల్లో విక్రయించే ఆహార పదార్థాల నిల్వలను అనుసరించి పేస్ట్ మేనేజ్ మెంట్ తప్పనిసరిగా చేయించాల్సి ఉంటుంది. అప్పుడే అ వ్యాపారానికి ఫుడ్ సేఫ్టీ అతారిటీ లైసెన్స్ ఇస్తారన్నదీ సమాచారం. ఇంట్రీగ్రెటెడ్ పేస్ట్ మేనేజ్ మెంట్ పద్ధతిని అమలుచేస్తే అ వ్యాపార సంస్థల్లోని ఆహార పదార్థాల నిల్వలు సురక్షితంగా ఉంటాయన్నది ప్రభుత్వ ఉద్దేశం. కాని జగిత్యాల లోని ఎన్నో ఆహార విక్రయ వ్యాపార సంస్థల్లో ఇలాంటి నిబంధనలు అమలు కావడం లేదన్నట్లు తెలిసింది. దరిమిలా వీటిల్లో కొనుగోలు చేసే ఆహార పదార్థాలు ఎలుకలు, బల్లులు, బొద్దింకలు, ఈగలు, దోమలు వంటి కిటకాలతో ప్రజలు రోగాల భారిన పడుతున్న సంఘటనలున్నాయాన్నట్లు తెలిసింది. కొన్ని సంస్థల్లో ఎలుకలు కరెంట్ వైర్లను కోరికడం మూలంగా షార్ట్ సర్క్యూట్ సంఘటనలు జరిగినట్లు ఫైర్ డిపార్ట్మెంట్ వాళ్ళే పేర్కొంటున్నారు. ఇంతటి ప్రమాద కర పరిస్థితులు జరిగే అవకాశాలు ఉన్నా హోటల్స్, ఫుడ్ కోర్టు, షాపింగ్ మాల్స్ కు అద్దె కిచ్చే ఓనర్స్ లక్షల్లో ఖర్చు అంటూ పేస్ట్ మేనేజ్ మెంట్ చేయించకుండానే ఆహార విక్రయ సంస్థలకు అద్దెకిస్తున్నట్లు తెలిసింది. వీటిలో ఆహార వస్తువుల విక్రయ లైసెన్సు ఇచ్చే ఆహార కల్తీ నిరోధక విభాగం అధికారులు మామూళ్లు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నట్లు తెలిసింది. ప్రజలు రోడ్ల మీద, చిన్న చిన్న వాటిల్లో ఫుడ్ ఐటమ్స్ కొంటె రోగాల పాలవుతామని భావించి ధర ఎక్కువైనా వెనుకాడకుండా పెద్ద పెద్ద వాటిల్లో కొనుగోలు చేస్తుంటారు. కాని ఇక్కడి ఆహార వస్తువులకు కూడా రక్షణ లేకపోవడంతోనే ప్రజారోగ్యం పై వ్యాపారులకు, అధికారులకు ఎంత పట్టింపు ఉందొ ఇట్టే తెలిసి పోతోంది. ప్రజా రోగ్య పరిరక్షనే బాధ్యత గా పనిచేయాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ శానిటరీ విభాగం అధికారుల పట్టింపు లేని ధోరణి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. నిజామాబాదు రోడ్లోని ఓ షాపింగ్ మాల్, యావర్ రోడ్డులో ఇటీవలే వెలిసిన ఓ షాపింగ్ మాల్ తోపాటు అదే రోడ్డులో మున్సిపల్ బంగ్లాలో వెలిసిన ఓ ఆహార విక్రయ సంస్థ కూడా పేస్ట్ కంట్రోల్ మేనేజ్ మెంట్ నిబంధనలను పాటించకుండా వ్యాపారాలను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ఇందులో రోజుకు లక్షల్లో విక్రయాలు జరుగుతుండగా కొనుగోళ్లు చేసినోళ్లు ఎందరు రోగాల భారిన పడుతున్నారో తెలియాల్సి ఉంది. నిత్యం మొబైల్స్ రిల్స్ ల్లో ఆహార కల్తీ వీడియోలు చూస్తూ జడుసుకుంటున్న పట్టణ ప్రజలు తమ కళ్ల ముందే జరుగుతున్న అమ్మకాలపై కొంతైనా జాగ్రత్త లు తీసుకోవాలని విద్యావంతులు అంటున్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు ప్రజారోగ్య పరిరక్షణ కోసం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం బాలల చదువు భవితకు వెలుగు



చర్చ:- హుస్నాబాద్:బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం .బాలల చదువు భవతి కి వెలుగు అని నినాదంతో ముందుకు పోదాం.చలి ఉంది కాబట్టివసతి గృహం లో ఉన్న విద్యార్థులకు దోమతెరలు దుప్పట్లు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన.బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్ర బోస్సిద్దిపేట జిల్లా కేంద్రంలోబాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్ర బోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేశారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వసతి గృహాల పరిస్థితి వసతి గృహాలు చదువుతున్న విద్యార్థులకు చలి తీవ్రంగా ఉంది కాబట్టి దోమతెరలు దుప్పట్లు ప్రత్యేక వైద్య శిబిరాలు వసతి గృహాలకు కిటికీలను ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు పరిశుభ్రత పాటించేందుకు ప్రత్యేకమైన చర్యలు అధికార యంత్రాంగం చొరో చూపాలని ఆయన కోరారు విద్య నా హక్కు బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం అని నినాదంతో ముందుకు పోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులే నవనిర్మాణ వ్యక్తులుగా తయారు కావాలని ఆయన అన్నారు బాలలు పనులు చేయకండి పలక బలపం పట్టేయండి అని తల్లిదండ్రులను వేడుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు బాలల హక్కులను కాల రాయవద్దని కోరారు బాలలకు స్వచ్ఛ గా ఉండే వాతావరణాన్ని కల్పించాలని ప్రతి చిన్న విషయంలో పిల్లలను మందలించవద్దని అన్నారు బాలలు బడిలో ఉండాలని పనిలో ఉంటే నేరమన్నారు ఇటికబట్టిలు కారికానాల్లో హోటల్లో బాల కార్మికులచే పని చేయించుకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు ఎవరన్నా పిల్లలచే పని చేపిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలని కోరారు బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా మనమంతా కృషి చేద్దాం అని ఆయన అన్నారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు బాలలభవతి బాలల ప్రగతి కోసం పునాదులు వేద్దామని ఆయన అన్నారు బాల కార్మిక చట్టాలు పకడిబందిగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు బాల కార్మిక లేని వ్యవస్థను నిర్మూలిద్దామని పేర్కొన్నారు పిల్లలు దేశ సంపదని నేటి బాలలే భావి భారత పౌరులు వారు అన్నారు బాల కార్మికులు గుర్తించి బడిలో చేర్పిద్దాం విద్యాబుద్ధులు నేర్పిద్దాం ఆయన కోరారు దేశానికి స్వతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు అయిపోతున్నప్పటికీ ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉండడం చాలా బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పిల్లల విద్యా హక్కును సమగ్రగా పరిరక్షించుకోవడానికి ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 పకడ్బందీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆయన కోరారు తెలంగాణ రాష్ట్రాన్ని బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అందుకు అవసరమున్న నిధులు బడ్జెట్లో కేటాయించాలని ఆయన కోరారు పని మానేసిన బడికి వస్తున్న బాలలందరికీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని లేదా అందుబాటులో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో వీరికి ప్రవేశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు విద్యార్థులు మంచి లక్ష్యాలు పెట్టుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు విద్యార్థి దశ నుండి స్వయం శక్తితో అభివృద్ధికి నాంది పలకాలన్నారు విద్యార్థి దశలో సమయాన్ని వృధా చేయకుండా పుస్తక పఠనం పై దృష్టి పెట్టాలన్నారు విద్యార్థి దశలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని తల్లిదండ్రుల కలను నిజం చేసేందుకు విద్యార్థులు దోహదపడాలని పేర్కొన్నారు మా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల కోసం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాల్య వివాహ నిర్మూల కోసం మేము కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా బాలల హక్కుల నిరంతరంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సు విజయవంతం

- ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భానుప్రియ




చర్చ,కొత్తగూడెం లీగల్ :డిసెంబర్ 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) రాష్ట్ర 5వ సదస్సును విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, న్యాయవాది భానుప్రియ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కొత్తగూడెం కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదుల సదస్సుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లాలోని న్యాయమూర్తులు, 33జిల్లాల న్యాయవాదులు వందలాదిగా హాజరై సదస్సును జయప్రదం చేశారని, సదస్సు నిర్వహించుటకు సహకరించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణకు, న్యాయవాదులకు, మీడియా ప్రతినిధులకు ధ్యాన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లాలో బలోపేతం చేయుటకు కృషి చేస్తామని, అసలు అంబేద్కర్ ఏం చెప్పాడు ? ఆయన దేశానికి ఏం చేశాడు ? నేటి పాలకులు ఏం చేస్తున్నారు అని నేటితరం యువత చర్చించుకోవాల్సిన అవసరం ఉందని, అంబేద్కర్ అనగానే రాజ్యాంగం రాశాడు. రిజర్వేషన్లు ఇచ్చాడనే ఒక పరిమిత అర్థంలో చూస్తున్నారని అలా కాకుండా అంబేద్కర్ అంటరానితనం, కులవివక్షపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి రాజ్యాంగ పుస్తకాలు అందించాలని నిర్దేశించుకున్నామని త్వరలో ఈకార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదులు గోపి కృష్ణ, యెర్రా కామేష్, సాదిక్ పాషా, అంబటి రమేష్, మారపాక రమేష్ కుమార్, వడ్లకొండ హరి తదితరులు పాల్గొన్నారు

# వృధా ఖర్చులకు లేని కొరత

- సింగరేణి ఆవిరవే దినోత్సవ వేడుకలకు నిధుల కొరతనా సిగ్గుచేటు
- సామాజిక సేవకులు కర్నే బాబురావు అసంత ృప్తి




చర్చ, మణుగూరు :వ ృధా ఖర్చులకు లేని కొరత సింగరేణి ఆవిరావే దినోత్సవ వేడుకలకు నిధులు కొరతనా సిగ్గుచేటని మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు అసంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ మణుగూరు డిసెంబర్ 23న జరగనున్న సింగరేణి ఆవిరవే దినోత్సవ వేడుకలకు సింగరేణి యాజమాన్యం భారీగా నిధుల కోత విధించడం అన్యాయమని . అన్ని ఏరియాలకు పరిమిత నిధులు మాత్రమే విడుదల చేస్తూ కార్పొరేట్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కంపెనీలో బొగ్గు ఉత్పత్తి, ఓబీ తొలగింపులో మణుగూరు ఏరియా ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. గత సంవత్సరం ఆవిరవే దినోత్సవ వేడుకలకు మణుగూరు ఏరియాకు రూ.3 లక్షల 60 వేల నిధులు కేటాయించగా, ఈసారి కేవలం రూ.60 వేలే కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.సింగరేణి ఆవిరవే దినోత్సవాన్ని కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా ఉద్యోగులు తమ కుటుంబాలతో కలిసి ఘనంగా జరుపుకునే పండుగగా భావిస్తారని, అలాంటి వేడుకలను కేవలం కార్యాలయాలకు పరిమితం చేయడం ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల మనోభావాలను దెబ్బతీస్తోందన్నారు. ఉద్యోగులు కష్టపడి కంపెనీకి లాభాలు తెస్తుంటే, వారి పండుగకు నిధులు తగ్గించడం తగదని పేర్కొన్నారు.గతంలో మైదానంలో భూగరగనులు, ఓసీపీలు, బ్లాస్టింగ్ గ్యాలరీ, రెస్క్యూ, పర్యావరణం వంటి ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి, సాంస్క ృతిక కార్యక్రమాలతో వేడుకలను ఘనంగా నిర్వహించేవారని గుర్తు చేశారు. ఈసారి అవన్నీ రద్దు చేసి జీఎం కార్యాలయంలో నామమాత్రంగా నిర్వహించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు


ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల మనోభావాలను గౌరవించి, డిసెంబర్ 18న జారీ చేసిన నిధుల కోత సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే స్టేడియంలో కుటుంబ సమేతంగా వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు.

# నూతనంగా గెలిచిన సర్పంచులు జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలను ప్రభుత్వానికి పంపాలి

- ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించిన బిజెపి, ప్రజల మనసులలో నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించలేరు
- డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- స్వతంత్ర ఉద్యమం నుండి పిరికిపందలా బయటకు వచ్చిన వీరసావర్కర్ బిజెపికి దేవుడయ్యాడు మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు
- ఈ దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీని బిజెపి అవమానిస్తుంది, దేశ స్వాతంత్రంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ ఎక్కడైనా కనిపించాయా.
- ఉపాధి హామీ పనికి వెళ్లిన ఎంతో మంది కూలీలు గాంధీ పనికి వెళ్యామని గర్వంగా చెప్పుకునేవారు.
- మానకొండూరు ఎమ్మెల్యే, డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ
- జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించేందుకు గాను గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త ఆ పథకం యొక్క విశిష్టతను ప్రజలకు వివరించాలి. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- ప్రయోజనకరమైన పథకాలను పేర్లు మార్చడంతో పాటు ఆ పథకాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు.కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్
- మహాత్మా గాంధీ చరిత్రను మరుగునపెట్టే ప్రయత్నం బిజెపి కొనసాగిస్తుంది. మాజీ ఎమ్మెల్యే, ఆరెపల్లి మోహన్





చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి కొత్త పథకాన్ని తెస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలను నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కరీంనగర్ నగరంలోని కారా?నా గడ్డ గాంధీ రోడ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మరియు కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు వి హనుమంతరావు, చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై నిరసన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.

■ నాడు ఈ దేశానికి నాయకత్వం వహించి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జవహర్లాల్ నెహ్రూ, గాంధీ కుటుంబం పై కుట్ర చేస్తున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు మాజీ పిసిసి అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి హనుమంతరావు మండిపడ్డారు. నాడు తిండి గింజలేని ఈ దేశంలో పరిశ్రమలు స్థాపించడంతోపాటు వ్యవసాయాన్ని ప్రోత్సహించి ప్రపంచ దేశాలకు ఈ దేశాన్ని పరిచయం చేసిన గొప్ప నేతగా నెహ్రూ చరిత్రలో నిలిచిపోయారని, హిందూ ముస్లిం సిక్ లాంటి అన్ని మతాల వారు ఈ దేశంలో ఉన్నారన్నారు. అందరూ కలిసి ఐక్యమత్యంగా ఉండాలనేది నాటి నేతల ఉద్దేశమని, భారతదేశ సంస్క ృతిలో అన్ని కులాలు అన్ని మతాల వారిని సమానత్వంతో చూడాలని ఒక చట్టం తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగం రూపంలో ఒక ఆలోచన చేశారని అన్నారు. బిజెపి పార్టీలో స్వాతంత్రంలో ఎంతమంది పాల్గొన్నారో నరేంద్ర మోడీ చెప్పాలనీ, స్వతంత్ర ఉద్యమం నుండి పిరికిపందలా బయటకు వచ్చిన వీరసావర్కర్ బిజెపికి దేవుడయ్యాడని ఆరోపించారు. నాడు ఇంతటి మీడియా పరిజ్ఞానం లేకపోయినా మహాత్మా గాంధీ ఆలోచనలను దేశ ప్రజలు గౌరవించారని, అంబే ద్కర్ను పార్లమెంటు సాక్షిగా అవమానించిన చరిత్ర అమిత్ షాదని, అంబేద్కర్ కూడా ఎంతోమంది చేత దేశంలో దేవునిలా గౌరవించబడుతున్నారని, గాంధీ పేరును తొలగించాలనే కుట్రలో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు నుండి ఆయన పేరును బిజెపి కేంద్ర ప్రభుత్వం తొలగించిందని తెలిపారు. ఆనాడు యుపీఏ ప్రభుత్వంలో దేశంలో ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారనే విషయాన్ని గమనించిన సోనియా గాంధీ ఈ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మందికి ఉపాధి కల్పించడంతోపాటు కడుపునిండా అన్నం పెట్టింది, ఈ పథకం ద్వారా గ్రామీణ స్థాయిలో చెరువులు, కుంటలకు పూడికలు తీయడంతో పాటు నీటి విలువ సామర్థ్యం పెంచడం తద్వారా వ్యవసాయం రంగానికి ప్రయోజనకరంగా మారి పండిన పంటల ద్వారా ప్రతి బిడ్డ కడుపునిండా అన్నం తిన్నారు వ్యవసాయ ఆధా రిత రంగాలు అభివ ృద్ధి చెందాయని, బిజెపి ఈ చట్టంలో చేసిన మార్పుల ద్వారా రాష్ట్రాలపై ఆర్థిక భారం పడనుందని అభిప్రాయడ్డారు. భవిష్యత్తులో మహాత్మా గాంధీ పేరును పూర్తిగా తొలగించి కొత్త పార్లమెంటుకు వీరసావర్కర్ పేరు లేదా నరేంద్ర మోడీ పేరును పెట్టే ప్రయత్నాలు బిజెపి చేస్తుందని, ఈ దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీని బిజెపి అవమానిస్తుందని అన్నారు. దేశ స్వాతంత్రంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ ఎక్కడైనా కనిపించాయా, కోట్ల రూపాయలు ఆస్తులు ఈ దేశం కోసం దార పోసి దేశం కోసం ప్రాణాలను అర్పించడానికి గాంధీ కుటుంబం ఎంతో చేసిందని పేర్కొన్నారు. ఈ చట్టాన్ని మార్చే విషయంలో బిజెపి వైఖరి మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

■ ఈ దేశంలో ఏ పథకానికి ఏ రాజకీయ పార్టీ ఇప్పటివరకు దేవుళ్ళ పేరును పెట్టలేదని, దేవుడిని రాజకీయాల్లోకి తీసుకురాలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ స్థాపించిన ఐఐటీల ద్వారా ఎంతో మంది విద్యార్థులు నేడు ప్రతినెల లక్ష రూపాయలకు పైగా సంపాదిస్తున్నారని అన్నారు. ఏ ప్రతిఫలం ఆశించకుండా మహాత్మా గాంధీ ఈ దేశం కోసం పోరాడారని, వారి పేరును, వారి చరిత్రను తొలగించాలనే ప్రయత్నం చేస్తే ప్రతి ఒక్కరు కదిలి రావాలన్నారు.

తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ నాంపల్లి దర్గా దగ్గర కూర్చొని బిక్షం ఎత్తుకునేవాడు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎంతోమంది మేధావుల ఉద్యోగ సంఘాల విద్యార్థుల కార్మికుల రైతుల శ్రమ ఉంది మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని, ఎలాంటి మార్పులు చేసినా సహించబోమని డిమాండ్ చేసారు చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం. నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును పెట్టడం జరిగిందని, సత్యం, అహింస ద్వారా ఈ దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహాత్మా గాంధీ చూపించిన మార్గాన్ని ప్రపంచంలోని అనేక దేశాలలో ఒబామా, నెల్సన్ మండేల లాంటి వాళ్ళు మహాత్మా గాంధీ సూర్తితో వారు చూపిన మార్గాన్ని ఎంచుకొని ఆ దేశాలకు స్వతంత్రాన్ని తీసుకువచ్చిన చరిత్ర ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకులను తరిమికొట్టి స్వాతంత్రాన్ని తెచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ, నాడు స్వతంత్ర ఉద్యమంతో పాటు అంటరానితనాన్ని రూపుమాపి, మహిళల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి మాత్మ గాంధీ, వారిని నేడు ప్రపంచంలో ఎన్నో దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, ప్రజా ప్రయోజనం కోసం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పేరు నుండి మహాత్మాగాంధీ పేరును తొలగించిన బిజెపి, ప్రజల మనసులలో నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించలేరని, దేశం కోసం ప్రాణాలు అర్పించి, తమ ఆస్తులను, ప్రాణాలను ధారపోసిన గాంధీ కుటుంబం పై బిజెపి ప్రభుత్వం నిరంతరంగా తన దాడులను కొనసాగిస్తుందని మండిపడ్డారు., సోనియా గాంధీ, రాహుల్ గాంధీని మానసికంగా ఇబ్బంది పెట్టడానికి ఈడీ విచారణ పేరుతో బిజెపి హింసించిందని, ఉన్నత కుటుంబం నుండి వచ్చిన నెహ్రూ ఈ దేశ స్వాతంత్రం కోసం జైలు జీవితం గడిపి దేశ స్వాతంత్రం కోసం దేశ ప్రజల అభ్యున్నతి కోసం పోరాడారని, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశం కోసం తన ప్రాణాలను అర్పించారని, తొమ్మిదేళ్లపాటు ఫ్యూడల్ వ్యవస్థ నడిపిన భారతీయ రాష్ట్ర సమితిని ఏ విధంగా బొంద పెట్టినామో అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను, పథకాలను మార్చాలని చూస్తే బిజెపికి కూడా అదే గతి పట్టిస్తామని హెచ్చరించారు. నూతనంగా గెలిచిన సర్పంచులు జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలని పిలుపునిచ్చారు.

ఎందరో మహానుభావుల త్యాగం ఫలితంగా ఈ దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, ఈ స్వాతంత్ర పోరాటానికి నాంది పలికి, దానిని నడిపించి, స్వాతంత్రం తీసుకువచ్చిన నాయకుడు మహాత్మా గాంధీ అని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. అలాంటి మహా నేతను స్మరించంటున్న పేదల నుండి, వారి మనసులో నుండి మహాత్మా గాంధీని దూరం చేయాలనే ఆలోచనతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి గాంధీని బిజెపి ప్రభుత్వం తొలగించిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారని, నా నియోజకవర్గంలో ఉపాధి హామీ పనికి వెళ్లిన ఎంతో మంది కూలీలు గాంధీ పనికి వెళ్ళమని గర్వంగా చెప్పుకునేవారని, ప్రజల్లో అంతటి స్థానం సంపాదించుకున్న మహాత్మా గాంధీ, 100% కేంద్ర నిధులతో కొనసాగుతున్న ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తుందని, గాంధీ చరిత్రను మరుగునపెట్టే ప్రయత్నం బిజెపి కొనసాగిస్తుందని అన్నారు.మహాత్మా గాంధీ లాంటివారు కాంగ్రెస్ జెండా చేతపట్టి స్వాతంత్రాన్ని సాధిస్తే, అప్పట్లో ఇంకా పురుడు పోసుకొని బిజెపి మహాత్మా గాంధీ గారిని ప్రజల నుండి దూరం చేయాలని చూస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోనియా గాంధీ యూపీఏ చైర్పర్సన్ గా ఉన్నప్పుడు పేదల కడుపు నింపాలని వంద రోజుల పని దినాలను కల్పిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ పథకం తీసుకు రావడం జరిగిందన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క పథకాన్ని తీసుకురాలేక పోయిందని, ఉన్న పథకాల నుండి మహాత్ముల పేరును తొలగించాలని చూస్తుందనీ అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కోత విధిస్తూ, బిజెపి పాలిత రాష్ట్రాల్లో అత్యధికంగా నిధులు మంజూరు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం, ఉపాధి హామీ నుండి మాత్మ గాంధీ పేరు తొలగించి ప్రజలకు గాంధీని శాశ్వతంగా దూరం చేయాలని చూస్తుందని, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ గ్రామాన ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు వివరించాలని కోరారు. బిజెపి చేస్తున్న పైశాచికాన్ని ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరం ఉందని అన్నారు.బిజెపి ప్రభుత్వం నాడు రైతు చట్టాలను తీసుకువస్తే దానిపై రాహుల్ గాంధీ నేత ృత్వంలో పోరాటం చేయడం ద్వారా వాటిని బిజెపి ప్రభుత్వం రద్దు చేసుకుందని, పేద ప్రజలకు లాభం జరగకుండా బిజెపి ప్రభుత్వం నేడు చట్టంలో మార్పు తీసుకురావడం జరిగిందని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అన్నారు.ఇతర దేశాలలో ఉన్న భారతదేశ సంపదను తీసుకోచ్చి ప్రతి భారతీయుడి అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా బిజెపి నేడు ప్రయోజనకరమైన పథకాలను పేర్లు మార్చడంతో పాటు ఆ పథకాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగింపు చేయడం పట్ల ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.పని లేని వారికి పని చేస్తామని అనుకునే వారికి కులం మతం ప్రాంతం అనే భేదం లేకుండా పని కల్పించడంతోపాటు వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నాడు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యుపిఏ ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించేందుకు గాను గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త ఆ పథకం యొక్క విశిష్టతను ప్రజలకు వివరించాలన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కర్ర సత్యప్రసన్న రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్యాల సుజిత్ కుమార్, జిల్లా,మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సన్మానం




చర్చ:- అక్కన్నపేట: మండలంలో :లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజ్ నాయక్ ఆధ్వర్యంలో అక్కన్నపేట మండలంలోని గిరిజన తండాల్లో ఇటీవల గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను సన్మానించారు. అదేవిధంగా పోటీలో ఉండి ఓడిపోయిన అభ్యర్థులను కూడా అభినందించి సన్మానించారు. గెలిచిన అభ్యర్థులకు శుభకాంక్షలు తెలుపుతూ, ఓడిన అభ్యర్థులు ప్రజల పక్షాన ఉంటూ వారి సమస్యలను పరిష్కారించేలా క ృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గెలిచిన సర్పంచ్ భూక్య క ృషా? నాయక్, ఉప సర్పంచ్ భూక్య తిరుపతి నాయక్, వార్డ్ మెంబర్లు మాలోతు సత్యం నాయక్, సర్పంచ్ పోటీదారుడు భూక్య వీరన్న నాయక్ లు ఉన్నారు. ఐలేని మల్లికార్జున్రెడ్డి, మోహన్ రెడ్డి, మాలోత్ రాంచందర్ నాయక్, భూక్య మోతిలాల్ నాయక్ తదితరులు ఉన్నారు

## నూతన సర్పంచ్ లను సన్మానించిన కేంద్రమంత్రి బండి సంజయ్



చర్చ:- కోహెడ: ఆదివారం రోజున :కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్టీ కార్యాలయంలో కలిసిన కోహెడ మండలంలో బిజెపి తరుపున గెలిచిన తీగలకుంటపల్లి, మైసంపల్లి, విజయ్ నగర్ కాలని, బత్తులవానిపల్లి గ్రామాల సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు వరికోలు గ్రామ ఉపసర్పంచ్ మ్యాకాల స్వర?లతసురేందర్ రెడ్డి,పకీడే సంపత్, కాతం సాదుల అమూల్యరాజశేఖర్ రెడ్డి,బత్తుల రాములు, ఉపసర్పంచ్ లు రాగుల మహేష్, ఎల్లబోయిన రాజ్ కుమార్, మ్యాదరవేని తిరుపతి, మారెల్లి శిరీషకరుణాకర్,ఆలేటి కిష్టారెడ్డి, గార్లను కేంద్రమంత్రి బండి సంజయన్న గారు శాలువ కప్పి సన్మానించి నమ్మకంతో నమ్మి గెలిపించిన గ్రామాల ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివ ృద్ధి చేసేందుకు అధిక నిధులు అందిస్తానని ప్రజలతో మమేకం అయి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశం, జాలిగం రమేష్, మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి,పొన్నాల శంకర్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, బొమ్మగాని రంజిత్, కత్తెర శ్రీనివాస్, నరేష్, ఐదు గ్రామాల వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీ.పీ.ఆర్ తో ప్రాణం నిలిపిన ట్రాఫిక్ పోలీసులు



చర్చ, జగిత్యాల : సివిల్ పోలీసులకు, ట్రాఫిక్ పోలీసులకు సి. వీ. ఆర్ పై కల్పించిన అవగాహనా ఆదివారం ఓ నిండు ప్రాణాన్ని నిలిపింది. స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో అక్కడ నిలిపి ఉన్న ఆటోను వెనుక నుంచి టీవీఎస్ ఎక్సల్ మోపేడ్ పై వస్తున్న ఓ పెద్ద మనిషి గుద్దుకొని క్రిందపడి ఆపస్మారక స్థితిలోకి చేరుకొన్నాడు. అదే ప్రాంతంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ఏ.ఎస్.ఐ రవీందర్ రావు, కానిస్టేబుల్ చంద్ర శేఖర్ హుటా హుటిన సంఘటన ప్రాంతానికి చేరుకొన్నారు. భాదితుడి పరిస్థితి ని గుర్తించిన రవీందర్ రావు తన తోటి కానిస్టేబుల్ చంద్ర శేఖర్ లు కలిసి ఆ పెద్దమనిషికి సి. పి. ఆర్ చేయడం తో కొంత సేపటికి భాదితుడు కోలుకోవడం వెంటనే అంబులెన్సు లో మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించారు. ట్రాఫిక్ పోలీసుల క ృషితో ఓ నిండు ప్రాణం నిలిచిందని పలువురు అభినందించారు?

## ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కొత్తగూడెం పట్టణం రైటర్ బస్తీ లోగల హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కేంద్రంలో ధ్యానం చేశారు. సెంటర్ కో ఆర్డినేటర్ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ధ్యానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతినిత్యం కనీసం 30 నిముషాలు ధ్యానం చేయడం వల్ల మనస్సుకి ప్రశాంతంగా లభిస్తుంది అని, చేసే పని మీద శ్రద్ధ ఉంటుంది అని చెప్పారు. కమలేష్ దాజి ఆధ్వర్యంలో ఒకటే హ ృదయం ఒకటే ప్రపంచం అనే సందేశంతో హార్ట్ ఫుల్ నెస్ స్థాపించి ధ్యానం, యోగ శిక్షణ ఇస్తున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ మెంబర్లు, ట్రైనర్లు, అభ్యాసకులు అందరూ పాల్గొన్నారు.

## సత్యనారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- మొదటిసారి మండలానికి విచ్చేసిన జిల్లా పార్టీ అధ్యక్షురాలుకు ఘన స్వాగతం పలికిన చర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు





చర్చ, చర్ల : చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలోని మిల్ రోడ్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా సుమారు 200 కుటుంబాలకు చెందిన గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గౌరవ తెలంగాణ రాష్ట్ర అభివ ృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న నూతనంగా చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి హ ృదయపూర్వకంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలపై ఉన్న అభిమానంతో, అలాగే శ్రీ పొదెం వీరయ్య నాయకత్వంపై ఉన్న విశ్వాసం, నమ్మకంతో గ్రామస్తులంతా స్వఛ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందరరేగా పార్టీలో చేరిన గ్రామస్తులంతా కాంగ్రెస్ కుటుం బంలో భాగమయ్యామని సంతోషం వ్యక్తం చేస్తూ, పార్టీ అభివ ృద్ధికి అంకితభావంతో పని చేస్తా మని స్పష్టం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి పదవిలో ఉంటూ పార్టీకి వెన్నుపోటు పోడిస్తే సహించం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ స్ట్రాంగ్ వార్నింగ్....
- అక్రమ సంపాదనతో పార్టీకి ద్రోహం చేసే వారిపై సిఎం కు ఫిర్యాదు చేస్తాం





**చర్చ, సత్తుపల్లి:** కాంగ్రెస్ రెబల్స్, బి ఆర్ ఎస్ అభ్యర్థులకు డబ్బులు పంపిణీ చేశాడంటూ ఓ కాంగ్రెస్ నాయకుని పై ఆరోపణలు చేశారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.
ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ప్రెస్ మీట్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పదవులు అనుభవిస్తూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెబల్స్ మరియు టిఆర్ఎస్ అభ్యర్థులకు డబ్బులు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించటం గొప్ప కాదని దమ్ము ధైర్యం ఉంటే కాంగ్రెస్ ను వీడి ఇలాంటి పనులు చేయాలని ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్య మంత్రి కి రిప్రెజెంటేషన్ అందిస్తు న్నామని అలానే ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఓడిపోయారంటూ గుర్తుచేస్తూ... సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరుడైన సైబర్ నేరస్తుడు పోట్రు ప్రవీణ్ అక్రమ ధనంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గొలవటం గొప్ప కాదని అలానే 40% స్థానాలు పొందా మనటంల ెక్కలురాకపోవడానికి నిదర్శ నమని...త్వరలోనే సైబర్ నేరగాడికి శిక్ష తప్పదు అంటూ హెచ్చరిస్తూ ప్రజాక్షేత్రంలో రూపాయి ఖర్చు పెట్టకుండా పోటీ చేసి గెలుద్దాం రా... అంటూ సవాలు విసిరారు మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 7233 కేసులు పరిష్కారం అయ్యాయి

**చర్చ, కొత్తగూడెం లీగల్ సెల్ :** జిల్లా వ్యాప్తంగా పరిష్కారమైన కేసుల వివరాలు



1. కొత్తగూడెం
సివిల్ కేసులు -28
16 మోటార్ వాహన ప్రమాద కేసులల లో 53లక్షల 40 వేల రూపాయలకు పరిష్కారం అయింది.
- క్రిమినల్ కేసులు
-3661
- పిఎల్ సి కేసులు : బ్యాంకు మరియు సైబర్ క్రైమ్ కేసులు: 230
మొత్తం పరిష్కారమైన కేసులు : 3990
2. ఇల్లందు
- సివిల్ కేసులు -10
- క్రిమినల్ కేసులు -493
- బ్యాంకు మరియు తెలిఫోన్ కేసులు -111
మొత్తం పరిష్కారమైన కేసులు : 614
3. భద్రాచలం
- క్రిమినల్ కేసులు -1298
- బ్యాంకు పి ఎల్ సి కేసులు -102
మొత్తం పరిష్కారమైన కేసులు : 1400
4. మణుగూరు
క్రిమినల్ కేసులు -1178
పి ఎల్ సి కేసులు : 51
మొత్తం పరిష్కారమైన కేసులు : 1229

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మంగపేట గ్రామ సర్పంచ్ శ్రీనివాస్





**చర్చ: కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపిపి సారయ్యగౌడ్ ఆద్వర్యంలో పెద్దపల్లి :** శాసనసభ్యులు విజయరమణ రావు చేస్తున్న ప్రజాసేవ, పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామ నూతనంగా ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ , ఉపసర్పంచ్ గోపాల్ మరియు వార్డు సభ్యులు శ్రీనివాస్, రాజు గార్లతో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు .
శివపల్లి గ్రామంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. అనంతరం పెద్దపల్లి జిల్లా జాగృతి జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గూడెపు కిరణ్ ,బి.ఆర్.ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది..
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన సింగరేణి ఉద్యోగులు



**చర్చ: రామగిరి, డిసెంబర్ 21:** సెంటినరీ కాలనీ సీ-2 క్వార్టర్ లలో శనివారం రాత్రి రత్నాపూర్ నూతన సర్పంచిగా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీరావును ఘనంగా సన్మానించారు. సీ-2 క్వార్టర్ లలో ఉద్యోగులందరు, కుటుంబ సభ్యులతో కలిసి సర్పంచును పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా వార్డ్ సభ్యులు బత్తుల.రాజమని రమేష్, జుట్టు యశోద లను ఘనంగా సన్మానించారు. పలు సమస్యలు విన్నవించారు. సర్పంచ్ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తాసిల్దార్



**చర్చ ,రామగిరి డిసెంబర్ 21:** రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన మైదం వరప్రసాద్, మహేశ్వర్, నాగేశ్వర్, తల్లి లలితమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ పరామర్శించారు. మృతురాలు లలితమ్మ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమెమృతి పట్ల వారి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# మాయదారి మాంజా..

- సంక్రాంతి వేళ గాలి పటాలకు మాంజా దిగుమతులు
- ప్రభుత్వం నిషేధం, బ్లాక్ లో జోరుగా విక్రయాలు
- వాహనదారుడిపై మాంజా దారం పదును

**చర్చ, వేములవాడ:-** రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోగాలిపటాల సందడి నెలకొంది. చిన్నపిల్లలు మొదలుకొని యువకుల వరకు ఎంత ఉత్సాహంగా గాలిపటాలని ఎగరేస్తూ సంతోషంగా గడుపు తున్నారు. ఇదిలా ఉంటే గాలిపటాలని ఎగిరేసేందుకు మాంజా దారాలను ఉపయోగించడంతో మానవ ప్రాణాలకు ముప్పు నెలకొంది. ఆదివారం గాలిపటాలకు వినియోగించిన మాంజా దారంతో ఓ వాహనదారుడు గాయాల పాలయ్యాడు. దీంతో మరోమారు మాంజా దారంతో పొంచి ఉన్న ప్రమాదం చర్చనీయాంశంగా మారింది. ప్రాణాలకు ముప్పు మాంజా దారాలు పదునుగా ఉండటం వల్ల మనుషులకు (ముఖ్యంగా బైక్ నడిపే వారికి గొంతు కోసుకోవడం), పక్షులకు తీవ్ర గాయాలు అవుతున్నాయి. బైక్‌లపై వెళ్లే వారి మెడలకు తగిలి తీవ్ర రక్తస్రావం, గాయాలు అవుతున్నాయి. దీంతో ఒక్కోసారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది. గాలిపటాలు ఎగురవేసే వారి చేతులకు కూడా గాయాలు అవుతున్నాయి.
పక్షులకు హాని: గాలిలో ఎగిరే పక్షుల రెక్కలకు, శరీరాలకు తగిలి గాయపడడం, చనిపోవడం జరుగుతోంది. చాలా పక్షులు మాంజా వల్ల మరణిస్తున్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

**పర్యావరణ కాలుష్యం:**

ప్లాస్టిక్‌తో తయారు చేసిన మాంజా (చైనా మాంజా) నేలలో, నీటిలో కలిసిపోకుండా చాలా సంవత్సరాలు ఉండి పర్యావరణాన్ని కలుషితం చేస్యడంతో పాటు, పర్యావరణానికి హాని చేస్తాయి. అందుకే చైనా మాంజా వంటి వాటిని నిషేధించాలని పెటా వంటి సంస్థలు కోరుతున్నాయి.
ఎందుకంటే ఇవి ప్లాస్టిక్‌తో తయారై పర్యావరణంలో కలిసిపోవు.

**జాగ్రత్త చర్యలు**

గాజు పూసిన మాంజా, ప్లాస్టిక్ దారాలు వాడకుండా, పత్తితో చేసిన సహజసిద్ధమైన దారాలను ఉపయోగించాలి.
మాంజా వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన పెంచుకొని, సురక్షితమైన పద్ధతులు పాటించడం చాలా ముఖ్యం.

**ప్రభుత్వాలు నిషేధం**

బ్లాక్ లో విక్రయాలు
చాలా రాష్ట్ర ప్రభుత్వాలు చైనా మాంజా వినియోగాన్ని నిషేధించాయి. అయినప్పటికీ వ్యాపారులు
పతంగులు ఎగురవేసేందుకు ఎక్కడెక్కడి నుంచో మాంజాలను తెప్పి స్తు బ్లాక్ లో విక్రయాలు చేపడుతున్నారు. దీంతో గాలిపటాలు ఎగరేసే వారు మాంజాపై ఆకర్షణ రేకెత్తిస్తోంది.

**పోలీసులు దృష్టిసారించాలి**

ప్రభుత్వాలు నిషేధించిన మాంజాలను అమ్మకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని, విక్రయాలు జరపకుండా వ్యాపారులకు తగు హెచ్చరికలు జారీచేయాలని కోరుతున్నారు.

# భారతీయ సంస్కృతి దారి తప్పకుండా చూడాలి

- ఉపాధ్యాయులు ఈ బాధ్యత తీసుకోవాలి.
- కళ్ళు మూస్తే దైవం .. తెరిస్తే దేశం కనపడాలి.
- ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్.






**చర్చ, సత్తుపల్లి:** భారతీయ సంస్కృతి దారి తప్పకుండా చూడాల్సిన బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని ఆర్.ఎస్.ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ (కరా?టక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్) భరత్ కుమార్ అన్నారు.
ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భగా"దేశ నిర్మాణంలో విద్యాసంస్థల పాత్ర "అనే అంశంపై ఖమ్మం జిల్లోని విద్యాసంస్థల యాజమాన్యాల వారితో సమావేశము నిర్వహించారు. ఆర్.ఎస్.ఎస్ ఖమ్మం జిల్లా సంఘ చాలక్ లక్కినేని ప్రసాద్ అధ్యక్షతన భారతదేశ పునర్వైభవమే లక్ష్యంగా ఈ సమావేశంలోఅవగాహన కల్పించారు. భరత్ కుమార్ మాట్లాడుతూ ... విద్యార్థులలో దేశభక్తి, జాతీయభావం పెంపొందించాల్సిన ఆవశ్యకతను వివరించారు. మన శరీరంలో అవయవాలు వేరైనా రక్తసంబంధం ఒకటే... అదేవిధంగా కులాలు, మతాలు వేరైనా ఇతరులను గౌరవించేటప్పుడు అందరూ ఒక్కటే అనే భావన కలిగి ఉండాలని సూచించారు.
ప్రతి మనిషికి కళ్ళు మూస్తే దైవం ...కళ్ళు తెరిస్తే దేశం కనిపించేలా దేశభక్తిని పెంచడం ద్వారా మన దేశం విశ్వ గురువుగా ఎదగాలని ఆకాంక్షించారు. నియమము ఉల్లంఘించనందున శ్రీరాముడు దేవుడు అయ్యాడని అని అన్నారు. జాతీయ జెండా ,జాతీయ గీతం ఎలాగో మనం తీసుకునే ఆహారానికి , తాగే నీటికి కూడా అదే విధమైన గౌరవం ఇవ్వాలని సూచించారు. మన ప్రయత్నం విద్యార్థుల్లో మార్పు తెచ్చేలా ఉండాలని తద్వారా భారతదేశం ఒక పుణ్య ప్రదేశం కావాలని ఆకాంక్షించారు. పకృతి ధర్మం, కుటుంబం ధర్మం, సమాజ ధర్మం కాపాడుతూ జీవించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ౨౦౦౦ రోజులకు చేరిన మొక్కలు నాటే ఉద్యమం

- ప్రకృతి హరిత దీక్షలో భాగంగా రామవరం లో 2000వ మొక్క నాటిన సంఘం వెంకట పుల్లయ్య, ఆకులూరి కనకరాజు, మొక్కల రాజశేఖర్









**చర్చ,భద్రాద్రి కొత్తగూడెం:** పర్యావరణ కాలుష్యం పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పచ్చదనమే మన భవిష్యత్తని చాటి చెబుతూ కొట్టూరి సూర్వి రాజశేఖర్ చేపట్టిన మొక్కలు నాటే ఉద్యమం మరో అరుదైన మైలురాయిని అందుకుంది. ప్రకృతి హరిత దీక్షలో భాగంగా ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమం 2000 రోజులకు చేరుకుంది. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుండటంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని, దీనికి పరిష్కారం పచ్చదనం పెంపొందించడమేనని భావించిన రాజశేఖర్ మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, వన్యప్రాణులను కాపాడడం లక్ష్యంగా ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రజల్లో పర్యావరణంపై చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో ఆయన ముందడుగు వేశారు. ఆరు సంవత్సరాల క్రితం జూలై 1న డాక్టర్స్ డే సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాజశేఖర్, గ్రీన్ మోటార్ వెహికల్ గార్డెన్ ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారు. సింగరేణియన్‌గా సేవలందించిన ఆయనకు మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ప్రశంసలు లభించాయి. ఆదివారం నాడు మొక్కలు నాటే కార్యక్రమం 2000 రోజులకు చేరుకున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం లోని ఆకునూరి కనకరాజు నివాసంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి హరిత దీక్ష సభ్యుల సమక్షంలో 2000వ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకునూరి కనకరాజు మాట్లాడుతూ, "కోటి మొక్కలు నాటి పద్మశ్రీ అవార్డు అందుకోవాలి" అంటూ మొక్కల రాజశేఖర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగం వెంకట పుల్లయ్య (ఎంవీఐ), టీఎన్‌జీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, సింగరేణి టిబిజికెఎస్ మాజీ అధ్యక్షులు ఆకునూరి కనకరాజు, కాంగ్రెస్ నాయకులు ఎస్.కె. గౌస్ భాయ్, లగడపాటి రమేష్ చంద్, గుండపునేని సతీష్, జి.సుగుణారావు (ప్రకృతి వైద్యులు), ఎండి ముస్తఫా, పర్వీన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు, ఝాన్సీరాణి, దశరథ్ రజువా, తుముల శ్రీనివాస్, డి.శ్రీను, యోగ కోచర్ల కమలారాణి, యంగ్ ఇండియా బాలు, ఇంగ్లీష్ మీడియా బాలు, బ్లడ్ డోనర్ కన్నా, ఫారుల్, నైనిక రజువా, అఫానే జైధి, ముచ్చాయశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

- జిల్లా వ్యాప్తంగా 7233 కేసులు పరిష్కారం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్
- జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలు ఏర్పాటు



**చర్చ, కొత్తగూడెం లీగల్ సెల్ :** జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 7233 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. ఈ సందర్భగ కక్షిదారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టులో 11 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ సారి జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన లభించిందని తెలిపారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారంకోసం కక్షిదారులు పెద్ద ఎత్తున ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇందుకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం చేసిన కృషిని కొనియాడారు. వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకున్న కక్షిదారులకు ఆవార్డు అందజేసి అభినందించారు. రాజీమార్గమే రాజమార్గం అని.. చిన్న తగాదాలను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని స్నేహ పూర్వక వాతావరణంలో ఉండాలని కక్షిదారులకు సూచించారు. రాజీ మార్గమే రాజమార్గమని కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం కల్పిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కేసు పరిష్కారమై అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుందన్నారు. కక్షిదారులకు పులిహోర మంచినీటి సదుపాయమును ఎస్బిఐ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కె. కిరణ్ కుమార్ మెజిస్ట్రేట్ లు సుచరిత,రవికుమార్,వినయ్ కుమార్, మెండు రాజమల్లు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జె. గోపికృష?, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు ఆర్. రామారావు, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పంపిన 'చీటీ' ప్రకారమే కేసీఆర్ కదలికలు



**హైదరాబాద్, డిసెంబర్ 21:** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హీట్ పెరిగింది. ప్రభుత్వ విప్, కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీ ఆర్ పార్టీ కార్యాలయానికి రావడం కాదు, అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ - బీజేపీ మధ్య 'చీకటి దోస్తానా' ఉందని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ కేసీఆర్‌కు ఒక 'చీటీ' పంపారని, ఆ పని చేయడానికే కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు.'మునిగిపోతున్న పార్టీని కాపాడుకోవడం కోసమే కేసీఆర్ బయటకు వచ్చారు. ప్రజల కోసం కాదు. మోదీ.. కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీయడం దేనికి సంకేతం? ఇంకా ఎంతకాలం ఈ చీకటి దోస్తానా చేస్తారు?" అని ప్రశ్నించారు. గతంలో నల్ల చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని, ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగిస్తే బీఆర్ఎస్ నాయకులు నోరు మెదపకపోవడాన్ని విమర్శించారు. వస్తే అసెంబ్లీలో చర్చిద్దామని సవాల్ విసిరిన ఆది శ్రీనివాస్, ఎనిమిది లక్షల కోట్ల అప్పులు, కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోవడం వంటి అంశాలపై కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా-గోదావరి జలాలను రాయలసీమకు మళ్లిస్తానని మాజీ మంత్రి రోజా ఇంటికి వెళ్లి కేసీఆర్ చెప్పారని, దీనికి తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు.

# అందుకే కేసీఆర్ బయటకు వచ్చారు



**హైదరాబాద్, డిసెంబరు 21 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్‌కి ఫాంహౌస్‌లో చలి పెడుతోందని.. అందుకే బయటకు వచ్చారని ఎద్దేవా చేశారు. (ఆదివారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మధుయాష్కీ గౌడ్ మాట్లాడారు. కేసీఆర్ సభ పెడుతున్న తెలంగాణ భవన్‌కు స్థలం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని గుర్తుచేశారు. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు రావడం వల్ల ఎలాంటి లాభం లేదని విమర్శించారు.కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ విషయంపై కేటీఆర్‌కు ఆయన తండ్రి కేసీఆర్ హితబోధ చేయాలని హితవు పలికారు. నది జలాలపై మాట్లాడే అర్హత కేసీఆర్‌కి ఎక్కడుందని ప్రశ్నల వర్ష కురిపించారు. పక్క రాష్ట్రానికి ఆనాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దగ్గర సరెండర్ అయింది కేసీఆర్ కాదా అని నిలదీశారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి అద్భుతమైన పాలన కొనసాగిస్తున్నారని మధుయాష్కీ గౌడ్ ప్రశంసించారు.

# మామా స్కోర్ చేశావా కొత్త దారుల్లో డ్రగ్స్ సరఫరా




**హైదరాబాద్:** నూతన సంవత్సర వేడుకలకు కొద్ది రోజులు మాత్రమే టైం ఉంది. ఇప్పుడే వీలైనంత మత్తు పదార్థాలను రవాణా చేయాలని స్మగ్లర్లు చూస్తున్నారు. ఫామ్‌హౌస్‌లు, బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్‌లు సరకును రవాణా చేసుకొనేందుకు రెడీ అవు తుండగా, అంతర్జాతీయ ముఠాలు డ్రగ్స్‌ను చేరవేయడానికి కొత్త మార్గాలు వెతుకుతున్నాయి.సహజీవనం సాగిస్తున్న జంటలే లక్ష్యం : ఒకవైపు మాదక ద్రవ్యాల కట్టడిలో కఠినంగా వ్యవహ రిస్తుంటే, మరోవైపు మత్తు ముఠాలు నూతన మార్గాలు వెతుకు తున్నాయి. ప్రధాన స్మగ్లర్లు ఇతర దేశాల్లో ఉంటూనే దేశంలోని ప్రధాన సిటీలకు సింథటిక్ డ్రగ్స్ చేరవేసేందుకు కొత్త ఎత్తులు వేస్తున్నారు. సరకు లావాదేవీలకు కోడ్ భాష ప్రయోగించి పోలీసులను ఏమార్చే యత్నం చేస్తున్నారు. డ్రగ్స్ దందాలో పరిచయమై, ప్రేమికులుగా మారిన, సహజీవనం సాగిస్తున్న జంటలను మాదక ద్రవ్యాలు తరలించేందుకు ఏజెంట్లుగా మలచుకుంటున్నట్లు హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (హెచ్‌న్యూ) దర్యాప్తులో గుర్తించింది.సింథటిక్ డ్రగ్స్ ఉచి తంగా ఇస్తూ : యెమెన్ నుంచి స్టూడెంట్ వీసాపై భారత్ వచ్చిన ఓ యువకుడు 3 నెలలకు ఒకసారి ఒక నగరం మారుతూ డ్రగ్స్ స్మగ్లింగ్‌లో ఆరితేరాడు. బెంగళూరు, హైదరాబాద్, గోవాల్లో 5 ఇళ్లను అద్దెకు తీసుకున్నాడు. ఏడుగురితో సహజీవనం సాగిస్తు న్నాడు. తాజాగా హైదరాబాద్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించినపుడు ఈ విషయాలు బయటకువచ్చాయి. వీసా గడువు ముగిసి నాలుగు సంవత్సరాలు అయినా ప్రాంతం మారుతూ దొరక్కుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తేల్చారు. మత్తు పదార్థాల సరఫరాకు తనతో సన్నిహితంగా ఉండే నలుగురు యువతులు, వారి బాయ్‌ఫ్రెండ్స్‌ను పావులుగా వాడుకున్నట్లు స్పష్టం చేశారు.నైజీరియన్లు, డ్రగ్‌కింగ్‌పిన్‌లు పబ్‌లు, పార్టీల్లో మత్తు పదార్థాలకు అలవాటుపడిన యువతులను గుర్తిస్తారు. వారికి సింథటిక్ డ్రగ్స్ ఉచితంగా ఇస్తూ దగ్గరవుతున్నారు. ప్రేమ, సహజీవనం ముసుగులో దగ్గరై అమ్మాయిలతో డ్రగ్స్ తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో ఎక్కువ శాతం ఉపాధి, ఉద్యోగం కోసం ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన అమ్మా యిలే ఉంటున్నారు. కొంపల్లి సమీపంలోనిప్రైవేట్ హాస్పిటల్?లో నర్సుగా పని చేస్తున్న ఓ యువతికి ఒక నైజీరియన్ ప్రేమ వల విసిరాడు. ఆమె ఉంటున్న ఇంటినే మత్తు పదార్థాల అడ్డాగా మార్చుకున్నాడుమామా స్కోర్ చేశావా! అంటూ ఆర్డర్ : డ్రగ్స్ లావాదేవీల్లో నిందితులు సోషల్ మీడియా యాప్‌లతో చర్చలు జరుపుతున్నారు. ఏయే సరకు ఎంత పరిమాణంలో కావాలనే వాటి కోసం కోడ్ భాష ప్రయోగిస్తున్నారు. 3 ప్రశ్నార్థకాలు(???) పంపిస్తే మాల్ కావాలంటూ ఆర్డర్, అటు నుంచి 3 చుక్కలు (...) వచ్చాయంటే సరకు రెడీగా ఉన్నట్లు అర్థం. ఓషన్ గంజా కోసం గ్రీన్, ఎండీఎంఏ కొనుగోలుదారులు ఐస్ కావాలని ఆర్డరిస్తారు. కొకైన్ కోసం సీ (సముద్రం) సింబాలిక్ గుర్తు ఉపయోగిస్తున్నారని పోలీసు అధికారి తెలిపారు. ముంబయిలో స్మగ్లర్లు ఎండీఎంఏకు ఇచ్చిన కోడ్ బకరా. ఎన్ని బకరాలు కావాలంటే అన్ని అంకెలు వేయాలి. డ్రగ్స్ సరఫరాలో అన్నిరకాల డ్రగ్స్‌కు కామన్ కోడ్ లాంగ్వేజ్ 'స్కోర్' సరకు కావాలంటే మామా స్కోర్ చేశావా! అంటూ ఆర్డర్ వస్తుంది. అక్కడ సరకు సిద్ధంగా ఉంటే స్కోర్ చేశానంటూ బదులు ఇస్తారు

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్‌మెన్ ఆత్మహత్యాయత్నం




**హైదరాబాద్:** హయత్‌నగర్‌లో గన్‌మెన్ ఆత్మహత్యాయత్నం తీవ్ర కలకలం రేపింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వద్ద గన్‌మెన్‌గా పనిచేస్తున్న కృష్ణ చైతన్య (ఆదివారం) ఉదయం హయత్‌నగర్ లోని తన ఇంట్లో గనతో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కామినేని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చైతన్యకు చికిత్స అందిస్తున్న వైద్యులు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాథమిక సమాచారం మేరకు గత రెండేళ్లుగా కృష్ణ చైతన్య బెట్టింగ్ యాప్స్‌ల్ల అప్పుల్లో కూరుకుపోయినట్లు తెలుస్తుంది. ఈ కారణం వల్లే ఆత్మహత్యకు పాల్పపడి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.ఈ ఘటన జరిగిన వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆస్పత్రికి వెళ్లి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చైతన్యకు కామినేని ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతుంది. వైద్యులు సర్జరీ చేస్తున్నారు.. ఆరోగ్య పరిస్థితి కాస్త విషమంగా ఉందని అన్నారు. ఫైరింగ్ సమయంలో బుల్లెట్ తల కొంచెం పక్కనుంచి వెళ్లినట్లు వైద్యులు చెబుతున్నారు. చైతన్య బెట్టింగ్ యాప్స్ వల్ల అప్పుల్లో కూరుకుపోయాడు. దాంతో వచ్చిన జీతం మొత్తం అప్పులకు కట్టాల్సి రావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. ఈ కారణంతోనే ఆత్మహత్యకు పాల్పపడి ఉండొచ్చని భావిస్తున్నా.. ఈ విషయాన్ని సంచలనం చేయవొద్దని కోరారు.

# కొండగట్టులో 100 గదులతో ధర్మశాల భూమి పూజకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్



**జగిత్యాల జిల్లా :** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయ రూపురేఖలు మారనున్నాయి. తిరు మల తిరుపతి దేవస్థానం సహకారంతో ఆలయంలో భారీ అభి వృద్ధి పనులు చేపట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం అంతర్జాతీయ స్థాయి వసతులను కల్పించే లక్ష్యంతో పనులు ప్రారంభం కానున్నాయి. అంజన్న క్షేత్రానికి పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తిరుమల తిరుపతి దేవస్థానం తన నిధులతో ఇక్కడ వంద గదుల భారీ ధర్మశాల, సువిశా లమైన దీక్షామండపం నిర్మించాలని నిర్ణయించింది. ఈ ప్రతిష్టాత్మక నిర్మాణాలకు టీటీడీ సుమారు రూ. 35.19 కోట్ల నిధులను మంజూరు చేసింది. దీనికి సంబంధించి శనివారం టీటీడీ ఇంజి నీరింగ్ అధికారుల బృందం కొండగట్టును సందర్శించింది. ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఘాట్ రోడ్డు పక్కన ఉన్న అనువైన స్థలాలను బృందం క్షుణ్ణంగా పరిశీలి ంచింది.కొండగట్టు అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ చూపారు. ఆయన విజ్ఞప్తి మేరకు టీటీడీ బోర్డు ఈ నిధులను కేటాయించడంలో కీలక పాత్ర పోషించింది. తన ఇష్టదైవమైన కొండగట్టు అంజన్నపై ఉన్న భక్తితో, ఈ ప్రాజెక్టును త్వరగా పట్టాలెక్కించాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో, వచ్చే నెల (జనవరి) 3వ తేదీన పవన్ కల్యాణ్ కొండగట్టుకు రానున్నట్లు తెలుస్తోంది. ఆ రోజు ఆయన స్వామివారిని దర్శించుకుని, టీటీడీ నిధులతో నిర్మించబోయే ధర్మశాల, దీక్షామండపానికి భూమిపూజ చేసే అవకాశం ఉందని సమాచారం.ప్రస్తుతం కొండగట్టుకు వచ్చే భక్తులు వసతి సౌకర్యాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హనుమాన్ జయంతి, దీక్షా విరమణల సమయంలో వేలాది మంది భక్తులు సరైన వసతి లేక ఇబ్బంది పడుతుంటారు. ఇప్పుడు నిర్మించబోయే వంద గదుల ధర్మశాల వల్ల సామాన్య భక్తులకు నాణ్యమైన వసతి అందుబాటులోకి వస్తుంది. అలాగే, దీక్షామ ండపం అందుబాటులోకి వస్తే మాలధారణ చేసే స్వాములకు భజనలు, నిత్య పూజలు నిర్వహించుకోవడానికి ఎంతో వెసులుబాటు కలుగుతుంది. ఘాట్ రోడ్డు పక్కన ఈ నిర్మాణాలు రావడం వల్ల భక్తులకు రవాణా పరంగా కూడా సౌకర్యవంతంగా ఉంటుంది.కొండగట్టు క్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయాలని తెలంగాణ ప్రభుత్వం కూడా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పుడు టీటీడీ నుంచి అందుతున్న రూ. 35 కోట్ల నిధులు ఆలయ అభివృద్ధికి మరింత బలాన్ని చేకూర్చనున్నాయి. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటనతో ఈ పనులు వేగవంతం కానున్నాయి. రాబోయే రోజుల్లో కొండగట్టు దక్షిణ భారతదేశంలోనే ఒక ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా విరాజిల్లడంఖాయంగా కనిపిస్తోంది.

# సహకార సంఘాల నిర్వీర్యానికి కాంగ్రెస్ కుట్ర



**హైదరాబాద్ :** సహకార సంఘాల నిర్వీర్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. గడువు ముగిసి రెండేళ్లు కావస్తున్నా పాలక మండళ్లకు ఎన్నికలు నిర్వహించకపోవడం దారుణం అన్నారు. ఎన్నికలకు వెళితే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని నామినేటెడ్ పద్ధతిలో పాలకమండళ్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. నామినేటెడ్ పద్ధతిలో సహకార సంఘాల పాలకవర్గాల నియామకం చేయాలన్న యోచన పూర్తి అప్రజాస్వామికమని విమర్శించారు.అలాంటి ఆలోచన ఉంటే ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. మొన్నటి పంచాయతీ ఎన్నికల ఫలితాలతో రేవంత్ రెడ్డి సర్కార్‌కు దిమ్మదిరిగిపోయిందన్నారు. ఎన్నికలకు వెళ్తే గుణపాఠం తప్పదనే ఉద్దేశంతో నామినేటెడ్ పద్ధతిలో వెళ్తున్నట్లు తెలుస్తుందన్నారు. సహకార సంఘాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని పేర్కొ న్నారు. సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బ్యాడ్ న్యూస్ అలా చేస్తే ఇళ్లు రద్దు



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆటుపోట్లు ఎదురవుతున్నాయి. సంవత్సరం సమీపిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రగతి కనిపించడం లేదు. గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విధానాన్ని అమలు చేయడంతో అక్రమాలకు అడ్డుకట్ట పడింది. పాత ఇంటికే బిల్లులు పొందాలని ఆశించిన లబ్ధిదారులకు నిరాశ కలిగింది. దీంతో చాలా మంది ఇళ్లను రద్దు చేసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అధికారుల నోటీసులు : పెద్దపల్లి జిల్లాలో 2 విడతల్లో 9,400 ఇళ్లు మంజూరు అయ్యాయి. వీటిలో 6,600 ఇళ్లకు కలెక్టర్ అనుమతి ఇచ్చారు. ఈ సంవత్స రం జనవరిలో తొలి, మే నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. 11 నెలలుగా లబ్ధిదారుల ఇళ్లకు అధికారు లు ప్రదక్షిణలు చేస్తున్నారు. పలు కారణాలతో నిర్మించుకో వడానికి దాటవేస్తూ వస్తున్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తేనే బిల్లులు వస్తాయని భావించిన కొందరు లబ్ధిదారులు రద్దు చేసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం ఇచ్చిన 45 రోజుల్లోపు పనులు మొదలుపెట్టాలి. నెలల గడుస్తున్నా ముందుకురాని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. జిల్లాలో 1,400 మంది రద్దు కోసం అంగీకార పత్రాలు ఇచ్చారు.పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు : గ్రామీణ ప్రాంతాల్లోని లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు పట్టణాల్లో లబ్ధిదారులను గుర్తిస్తున్నారు. రామగుండంలో 470, పెద్దపల్లిలో 411, సుల్తానాబాద్‌లో 220 మంజూరు చేశారు. వీరందరికీ అనుమతి పత్రాలు ఇచ్చి పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ఎన్నికల కోడ్ ముగియడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల ప్రగతిలో వేగం పెంచుతున్నారు.ఇందిరమ్మ ఇళు రద్దు చేసుకోవడానికి కారణాలు ఇవే : -ఎంతో మంది గతంలో మాదిరి పాత ఇల్లు, రేకుల షెడ్డుకు బిల్లు పొందాలని ఆలోచన చేస్తున్నారు.ఒక ఇంటిలో 4 గదులు ఉంటే ఏదో ఒక గది పేరిట బిల్లు తీసుకోవాలని అనుకుంటున్నారు.ప్రతీ ఇంటికి జియో ట్యాగింగ్ అనుసంధానించి ఫొటో చిత్రీకరించడంతో పాత ఇళ్లకు సమస్యలపై ఫిర్యాదులకు ప్రత్యేక కాల్ సెంటర్లు : ఇళ్లపై ఫిర్యాదుల కోసం కాల్ సెంటర్లను ప్రభుత్వం సెప్టెంబర్? నెల 11న మొదలుపెట్టింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఏమైనా సమస్యలు ఉంటే ఆదివారం మినహా మిగతా రోజుల్లో 18005995991 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలని సూచించింది. నెల రోజుల్లోపే మొత్తం 14,950 ఫిర్యాదులు అందాయి. వీటిపై బిల్లులు పెండింగ్, అధికారుల అక్రమాలపైనే అధికంగా వస్తున్నాయి. జిల్లాల్లో కార్యనిర్వహణాధికారి (ఈఈ) స్థాయిలో ఇళ్ల అప్రూవల్, ఆధార్ అప్?డేట్, జియో ట్యాగింగ్, ఆర్థికశాఖలో అనుమతులపైనా లబ్ధిదారులు కాల్ సెంటర్?ని ఆశ్రయిస్తున్నారు. లబ్ధిదారులు ఇంటి పునాది దశ తరువాత యాప్?లో బిల్లులను అప్?లోడ్ చేస్తున్నారు. హౌసింగ్ శాఖ నుంచి బిల్లులు మంజూరు అవుతాయి. కానీ బ్యాంకులో లబ్ధిదారుల ఆధార్ కార్డు, ఫోన్? నంబర్లకు సంబంధించి కేవైసీ అప్?డేట్ లేకపోవండతో బిల్లులు ఆగిపోతున్నాయి. ఇదే అదనుగా అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.

# విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రత్యేక ఎజెండాను రూపొందించాలి




**హనుమకొండ చౌరస్తా :** విశ్వవిద్యాలయాల అభివృద్ధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తున్నాయని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు(ఆరోపించారు. ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రత్యేక ఎజెండాను (రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం కేయూ గెస్ట్‌హౌస్‌లో పీడీఎస్‌యూ కేయూ కార్యవర్గ సమావేశం బి. బాలకృష? అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందరరేగా నరసింహారావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓయూ (అభివృద్ధికి వెయ్యి కోట్ల నిధులు కేటాయించి ఇతర విశ్వవిద్యాలయాల అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ) ప్రభుత్వం యూజీసీ అధికారులు వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.విశ్వవిద్యాలయాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం పీడీఎస్‌యూ రూపొందించిన యూనివర్సిటీ విద్యార్థుల ఎజెండా అమలు కోసం యూనివర్సిటీ విద్యార్థులంతా సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బి.అజయ్, కేయూ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష, లోకేష్, యాదగిరి, సహాయ కార్యదర్శులు గణేష్, పృధ్వీరాజ్, వంశీ, కోశాధికారి సంగీత, నాయకులు శ్రీకాంత్, నాగరాజు, అనిల్, వంశీ, నందు పాల్గొన్నారు.

# మాజీ మావోయిస్ట్ గాదె ఇన్నయ్య అరెస్ట్ కీలక డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్న ఎన్ఐఏ



**హైదరాబాద్:**తెలంగాణలోని జనగామ జిల్లాలో ఎన్ఐఏ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. మాజీ మావోయిస్టు గాదె ఇన్నారెడ్డిని అరెస్ట్ చేశారు. ఆయన నివాసం, నిర్వహిస్తున్న అనాథ ఆశ్రమంలో ఏకకాలంలో సోదాలు చేపట్టడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. జఫర్‌ఘడ్‌లో గాదె ఇన్నయ్య దంపతులు మా ఇల్లు పేరుతో ఒక అనాథ ఆశ్రమాన్ని నడుపుతున్నారు. మావోయిస్టులతో ఇన్నయ్యకు ఇంకా సంబంధాలు ఉన్నాయనే పక్కా సమాచారంతో ఎన్ఐఏ అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. అంతకుముందు ఇన్నయ్యను అరెస్ట్ చేసేందుకు అధికారులు ప్రయత్ని ంచగా.. ఆశ్రమంలోని చిన్నారులు అధికారులను అడ్డుకున్నారు. తమను అక్కున చేర్చుకున్న నాన్నను తీసుకెళ్లవద్దంటూ చిన్నారులు అధికారుల వాహనాలకు అడ్డం పడటంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆ తర్వాతన చిన్నారులను పక్కకు తొలగించి ఇన్నయ్యను అదుపులోకి తీసుకున్నారు.హిడ్మాతో సంబంధాలే కారణమా?పోలీసు వర్గాల సమాచారం ప్రకారం.. మావోయిస్టు కీలక నేత, మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ హిడ్మా ఇటీవల ఎన్‌కౌంటర్‌లో మరణించిన తర్వాత ఇన్నయ్య ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినట్లు తెలుస్తోంది. హిడ్మా మృతి తర్వాత మావోయిస్టు కేడర్‌ను తిరిగి ఏకం చేయడంలో ఇన్నయ్య ఏమైనా పాత్ర పోషిస్తున్నారా?, ఆశ్రమ ముసుగులో మావోయిస్టులకు నిధులు లేదా సమాచారం అందుతోందా? అనే కోణంలో లోతుగా విచారణ చేస్తోంది.గాదె ఇన్నారెడ్డి గతంలో మావోయిస్టు పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి, జనజీవన స్రవంతిలోకి వచ్చారు. అప్పటి నుండి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సోదాల్లో భాగంగా ఇన్నయ్య నివాసంలో కొన్ని కీలక పత్రాలు, మొబైల్ ఫోన్లు మరియు హార్డ్ డిస్క్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# జగన్ పుట్టినరోజు వేడుకలపై తీవ్రంగా స్పందించిన యనమల



**విజయవాడ, డిసెంబర్ 21:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53వ జన్మదినం (డిసెంబర్ 21, 2025) సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకుంటున్న నేపథ్యంలో టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ అనుచరులు తమ నాయకుడి పుట్టినరోజును పెద్ద ఎత్తున జరుపుకోవడంలో తప్పు లేదని అంటూనే, రామాయణంలో రాక్షసులు-విభీషణుడు ఉదాహరణతో జగన్ పాలనను రాక్షస రాజ్యంతో పోల్చారు. 'జగన్ అనుచరులు అతని పుట్టినరోజును పెద్ద ఎత్తున జరుపుకుంటే అందులో ఏమాత్రం తప్పు లేదు. రాక్షస శిష్యులు తమ రాక్షస రాజు పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉన్నప్పటికీ దానిని పొగుడుతారు. కానీ విభీషణుడి వంటి కొందరు అటువంటి పనికిమాలిన పొగడ్తలను అంగీకరించరు' అని యనమల వ్యాఖ్యానించారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన 'మరచిపోలేని తప్పులను' గుర్తుచేసుకుంటూ, రాష్ట్రాన్ని సంక్షోభం లోకి నెట్టిన 'చెత్త పాలన' అని ఆరోపించారు. యనమల మరింత తీవ్రంగా, జగన్‌ను 'విధ్వంసకుడు, ప్రజాస్వామ్య నియంత, అవినీతిపరుడు' అని పేర్కొంటూ దాఖలు చేసిన 11 ఛార్జ్‌షీట్లు, దాఖలు చేసిన 9 కంప్లైంట్లు, జప్తు చేసిన ఆస్తులను ఉదాహరించారు. ఆర్థిక నేరస్థులు హంతకుల కంటే ప్రమాదకరులని సుప్రీంకోర్టు గతంలో ఆర్థిక నేరాల సందర్భాల్లో పేర్కొన్న వ్యాఖ్యలను ఇక్కడ ప్రస్తావిస్తూ యనమల, జగన్ పాలనను 'మోసగాళ్ల పాలనగా' అభివర్ణించారు. 'అటువంటి స్వార్థపరుడైన నాయకుడు వంకర బుద్ధి గలవాడిగానే మిగిలిపోతాడు' అని హెచ్చరించారు.

# అధికారంలోకి వస్తే అంతు చూస్తాం రెచ్చిపోయిన కాకాణి



**నెల్లూరు, డిసెంబరు 21 :** వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మరోసారి రెచ్చిపోయారు. ఈసారి ఆయన ఇరిగేషన్ అధికారులపై బహిరంగంగా తీవ్ర స్థాయిలో బెదిరింపులకు దిగినట్లు సమాచారం. ఇరిగేషన్ విభాగంలోని ఇన్‌చార్జి ఎస్‌ఈ దేశీనాయక్, మేనేజర్ గంగాధర్ రెడ్డిలు టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అండతో అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈక్రమంలో ఇరిగేషన్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పదవీ విరమణ పొందినా, లెక్కలన్నీ సరి చేయిస్తానని... ఆస్తులు మొత్తం అమ్మించి కక్కిస్తామని వార్నింగ్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీ హయాంలో జరిగిన అవినీతిని ఇటీవల ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బయటపెట్టిన విషయం తెలిసిందే. మీడియాని వెంట పెట్టుకుని వెళ్లి.. కాకాణి పనులు చేయకుండానే రూ.కోట్లలో బిల్లులు చేసుకున్న ప్రాంతాలను సోమిరెడ్డి చూపారు. ఇరిగేషన్‌లో ఆధారాలు బయటపెట్టి రూ.150కోట్లకు పైగా అవినీతి చేశారని సోమిరెడ్డి ఆరోపణలు చేశారు. విజిలెన్స్ విచారణలోనూ నాటి అక్రమాలు బట్టబయలు అయ్యాయి. అయితే, సోమిరెడ్డి ఆరోపణలపై ఇప్పటికీ కాకాణి సమాధానం ఇవ్వకుండా ఇరిగేషన్ అధికారులపై ఎదురుదాడికి దిగడం గమనార్హం.

# భారత్ సైనిక, సాంకేతిక రంగాల్లో దూసుకెళ్తుంది హరిబాబు కీలక వ్యాఖ్యలు



**ప్రకాశం, డిసెంబరు 21 :** అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ఎంతో గౌరవం పెరిగిందని ఒడిస్సా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన దేశాన్ని ఎంతో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఆత్మ విశ్వాసంతో పని చేసే దేశంగా మనదేశం ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఒంగోలులో ఏబీవీపీ రాష్ట్ర 44వ మహాసభలు జరుగుతున్నాయి. ఈ సభకు ఇవాళ(ఆదివారం) ముఖ్య అతిథిగా హాజరయ్యారు కంభంపాటి హరిబాబు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఏబీవీపీ 44వ మహాసభలకు హాజరవ్వటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఏబీవీపీలో మంచి సేవ కార్యక్రమాలు చేసిన వారికి అవార్డులు దక్కుతాయని వెల్లడించారు. విద్యార్థులు సేవా రంగంలో అధికంగా పాల్గొని సేవలు అందించాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏబీవీపీని విస్తరించడానికి చాలా కష్టపడి పని చేశామని వివరించారు. తాము అనేక ప్రాంతాలు పర్యటించామని. విద్యార్థులతో చర్చించి సంభాషించామని తెలిపారు. విద్యార్థులకు ఉన్న సమస్యలతో పాటు హాస్టల్స్ ఉన్న సమస్యలు, స్కాలర్‌షిప్స్ సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ సహకరిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సమస్యలతో పాటు దేశంలో ఉన్న సమస్యలను కూడా తెలుసుకోవాలని కోరారు గవర్నర్ కంభంపాటి హరిబాబు. మన సైనికులు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిందని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడులను తిప్పి కొట్టామని చెప్పుకొచ్చారు. పాకిస్థాన్‌లో ఉన్న త్రివిధ దళాలను శిబిరాలను ధ్వంసం చేశామని తెలిపారు. భారతదేశానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా గుర్తింపు ఉందని వెల్లడించారు. మన దేశంలో రక్షణ పరికరా లను కూడా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని వివరించారు. దేశంలో విద్యుత్ వాడకం తగ్గి.. సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా ప్రధాని మోదీ అందుబాటులోకి తీసుకువచ్చారని చెప్పుకొచ్చారు. ఎలక్ట్రికల్ కార్లు కూడా దేశంలో పెరుగుతున్నాయని గవర్నర్ కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు.

# వంటబట్టని నూనెలు పెరుగుతున్న వంటనూనెల ధరలు



**విజయవాడ:** గత సెప్టెంబరులో నిలకడగా ఉన్న వంటనూనెల ధరలు సంక్రాంతి సమీపిస్తున్న సమయంలో క్రమేణా పెరుగుతున్నాయి. దిగుమతి పేరుతో సన్‌ఫ్లవర్ ఆయిల్స్ ధరలు పెంచేస్తున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండే సందర్భంలో సరఫరా తక్కువగా ఉందన్న వాదనలను తెరపైకి తెస్తూ ఏజెన్సీలు ఇలా కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. దీనిని కప్పిపుచ్చుకోడానికి తెలివిగా రూపాయితో డాలర్ విలువ పెరిగిందన్న వాదనను తెస్తున్నాయి. సన్‌ఫ్లవర్ ఆయిల్స్ దిగుమతిపైనే ఆధారపడి ఉంటాయి. మలేషియా, రష్యా, ఉజ్బెకిస్తాన్ నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతి అవుతుంది. ఈ క్రమంలో డాలర్లలో మనమేమీ డబ్బు చెల్లించట్లేదు. రూపాయిల్లోనే చెల్లిస్తున్న నేపథ్యంలో ధరల పెరుగుదలకు అవకాశమే లేదు. కానీ, ఏజెన్సీలు ఈ వాదనలు తెలివిగా తెస్తున్నాయి. డీలర్లు మాత్రం ఈ మాటలు చెప్పట్లేదు. పండుగల నేపథ్యంలో హోల్‌సేల్, రిటైల్ మార్కెట్కు సరఫరా చేసే ఏజెన్సీలు ఉద్దేశపూర్వకంగా ఇలా ప్రచారం చేస్తున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. పెరుగుదల ఇలా:మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాలంతా సన్‌ఫ్లవర్ ఆయిల్స్ లో ఎక్కువగా ఫ్రీడమ్, ఫార్చ్యూన్, గోల్డ్ డ్రాప్ నూనె ప్యాకెట్లను వినియోగిస్తారు. ఈ నూనె ప్యాకెట్లపై సెప్టెంబరులో ఎమ్మార్పీ రూ.185 ఉండగా, ప్రస్తుతం కూడా అదే కొనసాగుతోంది. ఈ ఎమ్మార్పీపైనే సెప్టెంబరులో ఫ్రీడమ్ ఆయిల్ రూ.140, గోల్డ్ డ్రాప్ రూ.135కు విక్రయించారు. ప్రస్తుతం కూడా ఎమ్మార్పీ రూ.185లే ఉండగా, హోల్సేల్ వ్యాపారుల వద్ద మాత్రం ఫ్రీడమ్ ఆయిలు రూ.153కు విక్రయిస్తున్నారు. సూపర్ మార్కెట్లలో కూడా ఇంచుమించు అదే ధరను ప్రదర్శిస్తున్నారు. సెమీ హోల్ సేల్ వ్యాపారులు రూ.155కు విక్రయిస్తున్నారు. రిటైల్లో ఇదే ఫ్రీడమ్, ఫార్చ్యూన్ ఆయిల్స్ రూ.160పైనే ఉన్నాయి. మండల, గ్రామీణ స్థాయిలో ఇంకా పెంచే విక్రయిస్తున్నారు. మొత్తంగా సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ ప్యాకెట్లపై రూ.10 నుంచి రూ.15 వరకు పెరుగుదల కనిపిస్తోంది. ఏజెన్సీలు ఉద్దేశపూర్వకంగా ధరలు పెంచుతున్నారని తెలుస్తోంది. ఈ ధరల పెరుగుదలకు చెప్పే కారణాలు.. తక్కువ పరిమాణంలో నిల్వల దిగుమతి, డాలర్ ప్రభావం. పామాయిల్ ప్యాకెట్లు చిన్నబోతున్నాయి. పేదలు ఎక్కువగా వినియోగించే పామాయిల్ ప్యాకెట్లు చిన్నబోతున్నాయి. లీటరు వంటనూనె ప్యాకెట్‌పై స్టాండర్డ్స్ ప్రకారం నికర పరిమాణం 910 గ్రాములుగా ఉండాలి. దీనిని ప్యాకెట్‌పై స్పష్టంగా కనిపించేలా ముద్రించాలి. కానీ, ప్రస్తుతం 750, 790, 850 గ్రాముల నికర పరిమాణంతో కూడిన ప్యాకెట్లు వస్తున్నాయి. వినియోగదారులు తెలుసుకోలేని విధంగా కంటికి కనిపించని విధంగా డిజిటల్ ప్రింటింగ్ వేస్తున్నారు. రూ.100కు అందుబాటులో ఉండే పామోలిన్ ప్యాకెట్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు వీలుగా డీలర్లు ఇలా చేస్తున్నారని చెబుతున్నారు. రిటైల్‌గా విక్రయించే సందర్భంలో లీటరు ధరలను వసూలు చేస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. పామాయిల్ ప్యాకెట్ల ఎమ్మార్పీ రూ.125 ఉండగా, రూ.113-రూ.118 మధ్య విక్రయిస్తున్నారు. 790 ఎంఎల్ ప్యాకెట్ అయితే ఎమ్మార్పీ రూ.115 ఉండగా, రూ.108కు విక్రయిస్తున్నారు. 750 ఎంఎల్ ప్యాకెట్‌పై రూ.108 ఎమ్మార్పీ ఉండగా, రూ.103కు విక్రయిస్తున్నారు. కొనుగోలుదారులను ఏమార్చుతున్నారు.

# అన్నయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన షర్మిల




**అమరావతి :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి (డిసెంబర్ 21) పుట్టినరోజు జరుపుకుంటున్నారు. వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా వైసీపీ నేతలు, అభిమానులు, కార్యకర్తల శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా వైఎస్ జగన్‌కు పుట్టినరోజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వైసీపీ శ్రేణులతో పాటుగా ఇతర పార్టీల నేతలు, రాజకీయ నాయకులు వైఎస్ జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల , తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి పొంగులేటి వంటి నేతలు వైఎస్ జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలోనే తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినవారికి వైఎస్ జగన్ రిప్లై ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఏపీసీసీ చీఫ్, సోదరి వైఎస్ షర్మిలకు వైఎస్ జగన్ ఇచ్చిన రిప్లై ప్రస్తుతం వైరల్ అవుతోంది. "%జా% అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా." అంటూ వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. షర్మిల ట్వీట్‌కు అమ్మా అంటూ వైఎస్ జగన్ రిప్లై ఇవ్వటం నెట్టింట వైరల్ అవుతోంది. థ్యాంక్యూ ఫర్ ద విషెస్ అమ్మా అంటూ వైఎస్ జగన్ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజనం పలు కామెంట్లు పెడుతున్నారు. రక్త సంబంధం అన్నింటి కంటే గొప్పందంటూ కామెంట్ చేస్తున్నారు. మరోవైపు గత కొంతకాలంగా వైఎస్ జగన్, వైఎస్ షర్మిల మధ్య సత్సంబంధాలు లేని సంగతి తెలిసిందే. రాజకీయంగానే కాకుండా, వ్యక్తిగతంగానూ ఇద్దరి మధ్య విభేదాలు బయటకు వచ్చాయి. ఆస్తి విషయంలో కోర్టులో కేసు నడుస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఏపీసీసీ చీఫ్ అయిన తర్వాత వైసీపీ మీద, వైఎస్ జగన్ మీద షర్మిల విమర్శలు, ఆరోపణలు ఎక్కుపెట్టడం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే వైసీపీ నుంచి కూడా వైఎస్ షర్మిలకు రివర్స్ కౌంటర్లు మొదలయ్యాయి.

## వైఎస్ జగన్ బర్త్‌డే సందర్భంగా స్పెషల్ కటౌట్ చర్చకు దారి తీసిన కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కటౌట్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వైఎస్ జగన్ బర్త్‌డే కటౌట్‌లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ఫొటోలు ఉండటంతో సర్వత్రా చర్చ జరుగుతోంది. శేరిలింగంపల్లికి చెందిన డాక్టర్ రవీందర్ యాదవ్ తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసం సమీపంలో ఈ కటౌన్‌ను ఏర్పాటు చేశాడు. 'హ్యాపీ బర్త్‌డే జగనన్న' అని కటౌట్‌పై ఉంది. రెండు పార్టీల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి కాబట్టే.. వైఎస్ జగన్ పుట్టిన రోజు కటౌట్‌లో కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు వేశారంటూ జనం గుసగుసలాడుకుంటున్నారు. బెంగళూరుకు వెళ్తున్న మాజీ సీఎం జగన్‌కు విమానంలో బాలిక పుష్పగుచ్ఛం అందించేలా వేసిన 'బర్త్‌డే' సెట్టింగ్ బెడిచికొట్టింది. జగన్ ఎక్కడకు వెళ్లినా, ఆఖరికి విమానం ఎక్కినా అభిమానులు చుట్టుముడుతున్నారని జనం బుర్రల్లోకి సోషల్‌మీడియా చేసిన వీడియో, చివరకు జనం పరిహాసానికి గురయింది. ఇలాంటి సినిమాటిక్ వీడియోలతో తమ కళ్లు కప్పలేరంటూ నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.


# జగన్ బర్త్‌డే వేడుక వైసీపీలో బయటపడ్డ కుమ్ములాటలు



**కర్నూలు, డిసెంబరు 21 :** వైసీపీ లో మరోసారి నేతల మధ్య తీవ్ర విభేదాలు, కుమ్ములాటలు బయటపడ్డాయి. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి53వ పుట్టినరోజు వేడుకలను వైసీపీ నేతలు నిర్వహించుకుంటున్నారు. ఈ క్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జరిగిన బర్త్‌డే వేడుకలు చర్చనీయాంశంగా మారాయి. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జరిగిన వివాదం వైసీపీ శ్రేణుల మధ్య హాట్ టాపిక్‌గా మారింది. జగన్ పుట్టినరోజు వేడుకను వేర్వేరుగా నిర్వహించడమే దీనికి కారణంగా తెలుస్తోంది వైసీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీవ్ రెడ్డి, కర్నూలు పార్లమెంటు సమన్వయకర్త బుట్టా రేణుక, ఆ పార్టీ సీనియర్ నాయకుడు రుద్ర గౌడ్‌లు వేర్వేరుగా పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ఈ వివాదం ఇప్పుడు వైసీపీలో అంతర్గత విభేదాలకు నాంది పలికింది. ఫ్యాన్ పార్టీ నేతల మధ్య నెలకొన్న రగడ అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ కుమ్ములాటలతో వైసీపీ కార్యకర్తలు కూడా అయోమయంలో పడ్డారు. పార్టీలో అగ్రనాయకులే ఇలా వేర్వేరుగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడమేంటనీ కార్యకర్తలు నిలదీస్తున్నారు. ఇలాంటి ఘటనలు పార్టీ సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయని వైసీపీ నేతలు వాపోతున్నారు. ఇప్పటికైనా హైకమాండ్ పట్టించుకోని నేతల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించాలని ఫ్యాన్ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

# బీచ్‌లో యువకుడి మృతి నెల్లూరు జిల్లాలో విషాదం

**నెల్లూరు జిల్లా** కోట మండలంలో విషాదం నెలకొంది. కోట మండలం శ్రీనివాససత్రం బీచ్‌కు స్నేహితులతో కలిసి వెళ్లిన యుగంధర్ (20) అనే విద్యార్థి మృతి చెందాడు. సరదాగా స్నేహితులతో సముద్ర స్నానానికి వెళ్లి అలల తాకిడికి యుగంధర్ గల్లంతయ్యాడు మృతుడు గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నట్లు సమాచారం . ఆదివారం మరో ఐదుగురు స్నేహితులతో కలిసి యుగంధర్ సరదాగా బీచ్‌కు వెళ్లి సముద్ర లోకి దిగాడు. అప్పటికే ఐదుగురు స్నేహితులు మద్యం సేవించి ఉన్నట్టు తెలుస్తోంది. మద్యం మత్తులో బలమైన అలల తాకిడికి ఊపిరాడక యుగంధర్ మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు . కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.



## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ హుండీకి రూ. 3.52 కోట్లు ఆదాయం

**తిరుమల :** ఏడుకొండల స్వామి కొలువుదీరిన తిరుమలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. దేశ,విదేశాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. నిన్న శ్రీవారిని 78,466 మంది భక్తులు దర్శించుకోగా 29,722 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల స్వామివారి హుండీకి రూ.3.52 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు. 23న మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా ఈనెల 23న మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా 23వ తేదీన ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతో 22వ తేదీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవని స్పష్టం చేశారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు.

# జీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం




**న్యూఢిల్లీ:** మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆదివారంనాడు ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గతంలో 100 రోజులు పని దినాలు కల్పించిన ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో 125 రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి పనిదినాలు కల్పించే లక్ష్యంతో కేంద్రం 'వీబి-జీ రామ్ జీ' బిల్లును తెచ్చింది. ఇటీవల ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'వీబి-జీ రామ్ జీ' బిల్లును పార్లమెంటు ముందుకు కేంద్రం తీసుకువచ్చింది. సమవేశాల చివరిరోజు లోక్‌సభలో 8 గంటల చర్చ అనంతరం బిల్లుకు ఆమోదం లభించింది. వెంటనే రాజ్యసభకు పంపి 4 గంటల చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపారు. చర్చకు తగిన సమయం ఇవ్వలేదంటూ విపక్షాలు రాజ్యసభలో వాకౌట్ చేశాయి. ఉభయసభలు ఆమోదించిన ఈ బిల్లును రాష్ట్రపతి ఆదివారంనాడు ఆమోదించడంతో బిల్లు చట్టంగా మారింది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పలు సంస్కరణలకు రూపమిస్తున్న మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజులు ఉపాధి కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. అయితే.. మోడీ ప్రభుత్వం ఈ పథకం నుంచి గాంధీ పేరున తొలగించాలనే ఉద్దేశంతో కొత్త చట్టంతో వస్తోంది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది ప్రభుత్వం. ఆదివారం బిల్లుపై ప్రెసిడెంట్ సంతకం చేశారు.

# ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్ ప్రియాంకతో సీక్రెట్ మీటింగ్



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీతో రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిశోర్ రహస్య భేటీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. డిసెంబరు 15న దిల్లీ వేదికగా దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ ప్రైవేటు సమావేశంలో ఏయే అంశాలపై చర్చించారనే దానిపై సస్పెన్స్ నెలకొంది. దీంతో బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం ఒక ప్రధాన ప్రాజెక్టును ప్రశాంత్ కిశోర్ చేపడతారనే ప్రచారం మొదలైంది. వచ్చే సంవత్సరం(2026) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ, అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో హస్తం పార్టీకి పీకే చేదోడుగా నిలిచే అవకాశాలు ఉన్నాయనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో పీకే, ప్రియాంకాగాంధీ రహస్య సమావేశం లోతుపాతులపై ఓ లుక్ వేద్దాం.పీకేతో భేటీపై ప్రియాంక ఏం చెప్పారు?తాజాగా పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రియాంకా గాంధీ వచ్చినప్పుడు, ప్రశాంత్ కిషోర్‌తో భేటీపై ఆమెను మీడియా ప్రశ్నించింది. దీనికి ప్రియాంక బదులిస్తూ.. "ఇది కూడా ఒక ప్రశ్నేనా?" అన్నారు. "కేంద్ర ప్రభుత్వం లోక్‌సభను ఎందుకు పనిచేయనివ్వడం లేదు. సభ కార్యకలాపాలకు పదే పదే అంతరాయం ఎందుకు కలిగిస్తోంది ? ఈ విషయాలపై మీరు ఎందుకు అడగరు?" అని ప్రియాంక పేర్కొన్నారు.ప్రియాంక నాయకత్వ పటిమపై పీకే అభిప్రాయమేంటి ?ప్రియాంకా గాంధీని పీకే ఎందుకు కలిశారు అనేది తెలుసుకునే ముందు, ఆమె నాయకత్వ పటిమపై పీకేకు ఉన్న వ్యక్తిగత అభిప్రాయాలను మనం తెలుసుకోవాలి. ప్రియాంక రాజకీయంగా ప్రతిభావంతురాలు అని గతంలో చాలాసార్లు పీకే కొనియాడారు. రాహుల్ గాంధీతో పోలిస్తే ప్రియాంకాగాంధీతోనే పీకే చనువుగా ఉంటారు. రాజకీయ అంశాలపై ఆమెతో స్వేచ్ఛగా చర్చిస్తుంటారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి బలమైన గొంతుకలుగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఉన్నారు. వారికి రాజకీయ గురువుగా తల్లి సోనియాగాంధీ వ్యవహరిస్తున్నారు. సోనియా దిశానిర్దేశంలో రాహుల్, ప్రియాంక ముందుకు సాగుతున్నారు.ప్రియాంకను పీకే ఎందుకు కలిశారు?ప్రశాంత్ కిశోర్‌కు కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని అన్ని పార్టీల అగ్రనేతలతోనూ బలమైన సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలకు కూడా పీకే సన్నిహితుడే. కేరళ, అసోం రాష్ట్రాల రాజకీయ సమీకరణాలపైనా ఆయనకు మంచి అవగాహన ఉంది. ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. దీంతో ఆ కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందనే టాక్ మొదలైంది. ఈనేపథ్యంలో పీకే సుదీర్ఘ అనుభవాన్ని, విస్తృత రాజకీయపరిచయాలను వినియోగించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈక్రమంలోనే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీతో పీకే భేటీ అయి ఉండొచ్చని అంటున్నారు. భవిష్యత్ రాజకీయ ప్రణాళికలు, సమీకరణాలపై వారి మధ్య చర్చ జరిగి ఉండొచ్చని చెబుతున్నారు.ఆ పోరాటాన్ని బలోపేతం చేయడమే మా టార్గెట్ : జన్ సురాజ్ప్రియాంకా గాంధీతో పీకే భేటీకి సంబంధించిన వివరాల గురించి జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతిని 'ఈటీవీ భారత్' పలు ప్రశ్నలు అడిగింది. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రశాంత్ కిశోర్ విజన్ ఈ మీటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే కలుస్తున్నారని తెలిపారు. బిహార్ తరహాలో ఇతర రాష్ట్రాల్లో బీజేపీకి గెలుపు దక్కకుండా అడ్డుకోవాలనే సంకల్పంతో పీకే ఉన్నారని మనోజ్ భారతి పేర్కొన్నారు. అయితే పీకే ప్రయత్నాలకు కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల నుంచి రాబోయే రోజుల్లో ఎలాంటి మద్దతు లభిస్తుందనేది వేచి చూడాలి.
బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రశాంత్ కిశోర్ కొంత విరామం తీసుకొని పాట్నాకు తిరిగి చేరుకున్నారు.

# ఆర్ఎస్ఎస్‌ను బీజేపీ కోణంలో చూడటం తప్పు




**కోల్‌కతా:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్‌ను తరచు రాజకీయ కోణంలో పోల్చి చూడటం వల్ల అపార్థాలు తలెత్తుతున్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కోల్‌కతాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్‌ను కేవలం మరో సేవా సంస్థగా చూడటం కూడా పొరపాటేనని అన్నారు. ఆర్ఎస్ఎస్‌ను బీజేపీతో పోల్చడం, రాజకీయ కోణంలో చూడటం పెద్ద పొరపాటని భాగవత్ స్పష్టం చేశారు. నైతక విలువలు, సామాజిక బాధ్యత కలిగిన సంఘ్ సేవకులను సృష్టించడం ద్వారా ఆరోగ్యమైన సమాజం, బలమైన దేశాన్ని నిర్మించేందుకు ఆర్ఎస్ఎస్ నిరంతరం కృషి చేస్తోందని వివరించారు.సంఘ్‌కు ఎలాంటి రాజకీయ ఎజెండా లేదని మోహన్ భాగవత్ స్పష్టత ఇచ్చారు. తమకు దేశమే తొలి ప్రాధాన్యమని, పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు సంఘ్ సేవకులు పనిచేస్తుంటారని వివరించారు. సంఘ్ కృషితో భారత్ మళ్లీ విశ్వగురువుగా నిలుస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఆర్ఎస్ఎస్ నైతిక విలువలు కలిగిన స్వయం సేవకులను తయారు చేస్తుందని, అలాంటి వ్యక్తుల నిస్వార్థ సేవలు, విలువలతో కూడిన జీవితమే దేశ పటిష్టత, అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని చెప్పారు. భారతదేశ సనాతన సంస్కృతీ విలువలకు కట్టుబడి ఉండటం, స్వదేశీని ప్రోత్సహించడం వంటివి జాతి నిర్మాణం, జాతి భద్రతకు అనివార్యమని అన్నారు.సంఘ్ లాంటి మరో ఆర్గనైజేషన్ లేదని, పోలికలతో సంఘ్‌ను అర్థం చేసుకోవాలంటే అది ఆపార్థాలకే దారితీస్తుందని చెప్పారు. స్వయం సేవకుల్లో వివిధ రంగాలకు చెందినవారున్నారని, కొందరు రాజకీయాల్లోనూ, కొందరు అధికారంలోనూ ఉన్నారని చెప్పారు. ఆకారణంగానే చాలామంది బీజేపీ కోణంలోంచి సంఘ్‌ను చూస్తుంటారని, అయితే అది పొరపాటని వివరించారు. సంఘ్‌ను అర్థం చేసుకోవాలంటే సంఘ్ గురించి తెలుసుకుని, నేరుగా అవగాహన చేసుకుని, ఆ అనుభూతిని పొందినప్పుడే తెలుస్తుందన్నారు. కేవలం బయట నుంచి చూసి అవగాహన చేసుకోవడం కుదరదని, ఎందుకంటే ఎవరి దృష్టికోణం వారికి ఉంటుందని అన్నారు. పేదల అభ్యున్నత, హిందూ సమాజ పరిరక్షణకు సంఘ్ పనిచేస్తోందని చెప్పారు.

# మధ్యప్రదేశ్ అప్పు రూ.4.65 లక్షల కోట్లు



**భోపాల్:** మధ్యప్రదేశ్ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను ఇది మించిపోయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న అప్పులపై ఆ రాష్ట్ర మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భోపాల్‌లోని కుషాభావు ఠాక్రే కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్తర, మధ్య రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశం జరిగింది.కాగా, మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రి కైలాష్ విజయవర్గియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను అప్పులు మించిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా క్షీణించిందని మంత్రి కైలాష్ విజయవర్గియా అంగీకరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని పెంచాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాంతాల అభివృద్ధికి నగరాలు బాధ్యత వహించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. అమృత్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలకు కేంద్ర సహాయం మరింత అవసరమని అన్నారు.

# అనంత పద్మనాభస్వామి ఆలయంలో కలకలం



**కేరళ:** కేరళలోని తిరువనంతపురం శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలో కలకలం రేగింది. స్మార్ట్ కళ్లజోడు పెట్టుకుని ఆలయంలోకి ప్రవేశించిన విదేశీ భక్తుడు.. దాని సాయంతో లోపలి రికార్డు చేసేందుకు ప్రయత్నించాడు. దీన్ని గమనించిన భద్రతా సిబ్బంది అప్రమత్తమై.. అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. డిసెంబరు 20న శనివారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘటనలో నిందితుడ్ని సింగపూర్‌లోని నార్త్‌షోర్ డ్రైవ్‌కు చెందిన తిరునీపనార్ (49)గా గుర్తించారు. తిరునీపనార్‌ను శ్రీలంక సంతతికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలోకి శనివారం ఉదయం 9.25 గంటల సమయంలో తిరునీపనార్ కెమెరా అమర్చిన స్మార్ట్ కళ్లజోడు ధరించి ప్రవేశించాడు. అనంతరం లోపల వీడియో రికార్డు చేయడం మొదలుపెట్టాడు. ఆలయ ఉత్తరంవైపు, తులాభారం మండపం, సహా ఇతర ప్రదేశాలను వీడియోలో బంధించాడు. అతడి చర్యలను గుర్తించిన సెక్యూరిటీ వెంటనే అలర్ట్ అయి అదుపులోకి తీసుకుంది. అనంతరం స్థానిక పోలీసులకు అప్పగించారు. ఆలయ అధికారుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడికి నోటీసులు ఇచ్చి వదిలిపెట్టిన పోలీసులు.. డిసెంబర్ 21న విచారణకు రావాలని ఆదేశించారు.శ్రీలంక సంతతికి చెందిన తిరునీపనార్ కేరళలో పర్యాటక ప్రదేశాలను చూసేందుకు వచ్చినట్టు పోలీసులు తెలిపారు. అయితే, పద్మనాభస్వామి ఆలయంలో ఇలాంటి సంఘటన జరగడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది జులైలో గుజరాత్‌కు చెందిన సురేంద్ర షా అనే వ్యక్తి ఆలయం లోపలి వీడియో తీయడానికి ప్రయత్నించడంతో భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. కుటుంబంతో కలిసి ఆలయ సందర్శనకు వచ్చిన అతడు స్మార్ట్ కళ్లజోడు పెట్టుకుని ప్రవేశించాడు. కాగా, 8వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయంలో టన్నుల కొద్దీ బంగారం, వజ్రాలు, విగ్రహాలు 2011లో బయటపడటంతో ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఆలయ నేలమాళిగలోని ఆరు గదుల్లో అపార సంపదలు బయటపడ్డాయి. అయితే, ఐదు గదులను తెరవగా.. ఆరో గది మాత్రం తెరవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆ గది తలుపులపై నాగబంధనం ఉందని, తెరిస్తే అరిష్టమనే ప్రచారం కూడా జరిగింది.

# మహారాష్ట్ర లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం



**ముంబై:** మహారాష్ట్ర లో జరిగిన మున్సిపల్ కౌన్సిల్, నగర పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. బీజేపీ సారథ్యంలోని మహాయుతి , విపక్ష మహావికాస్ అఘాడి ఈ ఎన్నికల్లో పోటీ పడగా, మహాయుతి కూటమి ముఖ్యంగా బీజేపీ తిరుగులేని అధిక్యత చాటుతోంది. మొత్తం 288 స్థానిక సంస్థలకు (246 మున్సిపల్ కౌన్సిళ్లు, 42 నగర పంచాయతీలు) రెండు దశలుగా డిసెంబర్ 2, డిసెంబర్ 20న పోలింగ్ జరుగగా, ఆదివారం ఉదయం 10 గంటలకు కౌంటింగ్ మొదలైంది.మధ్యాహ్నం 3 గంటల వరకూ వెలువడిన ఫలితాల సరళి ప్రకారం, మహాయుతి కూటమి 214 స్థానాల్లో గెలుపును ఖాయం చేసుకోగా, బీజేపీ 118 స్థానాల్లో ఆధిక్యత కొనసాగిస్తోంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 59 స్థానాల్లో, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 37 స్థానాల్లో లీడింగ్‌లో ఉన్నాయి. విపక్ష మహాకుటమి 49 స్థానాల్లో ఆధిక్యతలో ఉంది. కూటమిలోని కాంగ్రెస్ 32 స్థానాల్లో అధిక్యత సాగిస్తోంది.కాగా, ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే జనవరి 15న జరిగే బీఎంసీ సహా 29 కార్పొరేషన్ల ఎన్నికలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మీరు మా హృదయాల్లో ఎప్పటికీ ఉంటారు



**బంగ్లాదేశ్ :** భారతదేశ వ్యతిరేకి, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ ఆదర్శాలను తాము ముందుకు తీసుకెళ్తామని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ అన్నారు. హాదీ అంత్యక్రియల్లో పాల్గొన్న యూనస్.. అక్కడున్న వేలాది మందిని ఉద్దేశించి ప్రసంగించారు.'ఉస్మాన్ హాదీ నేను మీకు వీడ్కోలు చెప్పేందుకు ఇక్కడకు రాలేదు. బంగ్లాదేశ్ ఉన్నంత కాలం ఈ దేశ ప్రజలందరి హృదయాల్లో మీరు ఉంటారు. అక్కడి నుంచి నిన్ను ఎవరూ తొలగించలేరు. నువ్వు మాకు చెప్పిన మాటను నెరవేరుస్తామని ప్రమాణం చేస్తున్నా. దేశ ప్రజలందరూ మీ ఆదర్శాలను కొనసాగిస్తారు' అని యూనస్ వ్యాఖ్యానించారు.హాదీ ప్రేమ, మానవత్వం, ప్రజలతో కలిసిపోయే విధానాన్ని యూనస్ ప్రశంసించారు. ఈ దేశం మరచిపోలేనీ మంత్రాన్ని హాదీ తమకు ఇచ్చారని, అది ఎప్పటికీ తమ చెవుల్లో ప్రతిధ్వనిస్తుందని అన్నారు. ప్రపంచం ముందు బంగ్లా తలెత్తుకుని ఉంటుందని, ఎవరి వద్ద తలవంచదని వ్యాఖ్యానించారు. ఈ సందరరేగా ఎన్నికల్లో పాల్గొనాలనే హాదీ అకాంక్ష గురించి గుర్తుచేశారు.కాగా షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు గత ఏడాది విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో హాదీ కీలకపాత్ర పోషించాడు. ఈనెల ఆరంభంలో గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై దాడి చేశారు. దాంతో ఆయన చికిత్స పొందుతూ మృతిచెందాడు. హాదీ మృతితో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు.

# దక్షిణాఫ్రికాలో కాల్పుల కలకలం 9 మంది మృతి



**దక్షిణాఫ్రికా:** మరోసారి కాల్పులు కలకలం రేపాయి. జోహెన్నెస్‌బర్గ్() ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని ముష్కరులు జరిపిన ఈ కాల్పుల్లో 9 మంది మృతి చెందారు. ఆ దేశంలో ఈ నెల 6న ఇదే తరహాలో ప్రిటోరియా(సమీపంలో కాల్పులు జరగ్గా.. తాజా ఘటన రెండోది. ఈ ఘటనతో అక్కడ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు అధికారులు.జోహెన్నెస్‌బర్గ్ శివారులోని బంగారు గనుల ప్రాంతం బెకర్స్‌డాల్( టావెర్న్ టౌన్‌షిప్‌లో ఈ దారుణం చోటు చేసుకుందని అక్కడి అధికారులు వెల్లడించారు. సుమారు డజను మందితో కూడిన గుంపు ఈ కాల్పులకు తెగబడగా.. ముగ్గురు చిన్నారులు సహా 9 మంది చనిపోయారని, మరో 10 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నాడమని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. అయితే.. ఈ కాల్పులకు కచ్చితమైన కారణాలేవీ తెలియరాలేదని వారు అన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్టు స్పష్టం చేశారు.రెండు వాహనాల్లో అక్కడకు చేరుకున్న దుండగులు.. తొలుత ఓసారి కాల్పులు జరిపారు. దీంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు తీశారు. పారిపోయేందుకు ప్రయత్నించగా.. మరోసారి కాల్పులకు దిగారు. అయితే.. అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న ప్రాంతంలోనే ఈ కాల్పులు జరిగాయని అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్, సెప్టెంబర్ నెలల మధ్యలో రోజుకు సగటున 63 మంది ప్రాణాలు కోల్పోయారని అక్కడి నివేదికలు వెల్లడించాయి.

# మూడో టెస్టులో ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా జయభేరి



సొంతగడ్డపై అటు బ్యాటింగ్.. ఇటు బౌలింగ్‌లో అదరగొడుతోన్న ఆస్ట్రేలియా యాషెస్ సిరీస్‌ను కైవసం చేసుకుంది(2025). అడిలైడ్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై 82 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది ఆసీస్. ఫలితంగా.. 5 మ్యాచ్‌ల సిరీస్‌లో మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే 3-0 ఆధిక్యంతో పాటు సిరీస్‌నూ కైవసం చేసుకుంది2025). అలెక్స్ కేరీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డ్ లభించింది.కష్ట సాధ్యమైన 435 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్(. తమ రెండో ఇన్నింగ్స్‌లో 352 పరుగులకే పరిమితమైంది. ఇంగ్లీష్ బ్యాటర్లలో జాక్ క్రాలీ (85), జేమీ స్మిత్(60), విల్‌జాక్స్ (47) మాత్రమే రాణించారు. మిగతా బ్యాట్స్‌మన్ విఫలమవడంతో 82 పరుగులతో పరాజయం తప్పలేదు. ఆసీస్ బౌలర్లలో కెప్టెన్ పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్ చెరో 3 వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. బోలండ్ ఒక వికెట్ చేజిక్కించుకున్నాడు. అంతకముందు.. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 349 పరుగులకు ఆలౌటైంది. ట్రావిస్ హెడ్(170) భారీ సెంచరీతో రాణించగా.. అలెక్స్ కేరీ(72) అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ అంతా చెప్పుకోదగ్గ స్థాయిలో పరుగులు సాధించకపోవడంతో ఆశించిన దానికంటే తక్కువ స్కోరు చేయగలిగింది. ఇంగ్లంగ్ బౌలర్లలో జోష్ టంగ్ 4 వికెట్లతో చెలరేగగా.. బ్రైడన్ కార్స్ 3 వికెట్లతో అలరించాడు. కెప్టెన్ స్టోక్స్, అర్చర్, విల్‌జాక్స్ తలో వికెట్ తీశారు.ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్.. తొలి ఇన్నింగ్స్‌లో అలెక్స్ కేరీ(106) సెంచరీ సాధించడంతో 371 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా (82), మిచెల్ స్టార్క్ (54) హాఫ్ సెంచరీలు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగులకే ఆలౌటైంది. ఆ టీమ్‌లో సారథి స్టోక్స్(83), పదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన అర్చర్ (51) హాఫ్ సెంచరీల సాయంతో పర్వాలేదనిపించే స్కోరు చేయగలిగింది.

# ఇప్పుడు గిల్ నెక్స్ట్ సూర్యకుమార్



2026లో జరిగే టీ20 వరల్డ్ కప్‌నకు ఎంపికైన జట్టులో టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై వేటు పడిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడు టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్‌కు ఇదో హెచ్చరికలా మారింది. సుమారు ఏడాది కాలం తర్వాత టీ20ల్లో పునరాగమనం చేసిన గిల్.. పేలవ ఫామ్‌తో జట్టులో స్థానం కోల్పోయాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు టీ20 మ్యాచుల్లో ఓపెనర్‌గా వచ్చి.. వరుసగా 4, 0, 28 పరుగలు చేసి దారుణంగా విఫలమయ్యాడు. ఫలితంగా టీమ్ మేనేజ్‌మెంట్ అతణ్ని పక్కన పెట్టాల్సి వచ్చింది. కెప్టెన్‌గా ఓకే.. కానీ. .ఇక, ఇటీవల పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న మరో ఆటగాడు సూర్యకుమార్ యాదవ్. అయినప్పటికీ కెప్టెన్‌గా అతడికి మరో అవకాశం కల్పించారు సెలెక్టర్లు. అయితే.. వచ్చే ఏడాది ప్రపంచ కప్ అనంతరం సూర్యను కెప్టెన్సీ నుంచి తప్పించేందుకు బీసీసీఐ( సన్నద్ధ మైనట్టు సమాచారం. సారథిగా జట్టును నడిపించడంలో స్కై సక్సెస్ అయినప్పటికీ.. బ్యాటర్‌గా మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. టీ20 కెప్టెన్‌గా సూర్య బాధ్యతలు చేపట్టాక 35 మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా 28 విజయాలు సాధించింది. 5 మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడగా.. రెండింట్లో ఫలితం రాలేదు. ఇక ఆటగాడిగా.. గత 24 ఇన్నింగ్స్‌లలో ఒక్క అర్ధసెంచరీ కూడా సాధించలేకపోయాడు సూర్య. ఈ ఏడాది 19 ఇన్నింగ్స్‌ల్లో 123.2 స్ట్రైక్ రేట్‌తో కేవలం 218 పరుగులు మాత్రమే చేయడం అతడి చెత్త ప్రదర్శనకు నిదర్శనం.సారథ్య బాధ్యతలు సూర్య కుమార్ బ్యాటింగ్‌పై ప్రభావం చూపుతున్నట్టు బీసీసీఐ భావిస్తోంది. దీంతో అతడి స్థానంలో మరో ఆటగాడికి పగ్గాలు అప్పగించాలని బీసీసీఐ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. వాస్తవానికి కెప్టెన్సీ నుంచి సూర్యను ముందే తొలగించాలని భావించినప్పటికీ.. టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో మెగా టోర్నీ ముందు తమ నిర్ణయాన్ని సెలక్టర్లు వాయిదా వేసుకున్నట్టు సమాచారం. అయితే.. అతను ఫామ్ అందుకోకపోతే భవిష్యత్తులో ఆటగాడిగానూ కొనసాగే అవకాశాలు సన్నగిల్లినట్టే. ఇప్పుడు శుభ్‌మన్ విషయంలో జరిగినదే.. రానున్న కాలంలో స్కై విషయంలోనూ రిపీట్ కావచ్చు.

# ఐపీఎల్ వేలంలో అవమానం మైదానంలో ప్రతీకారం



ఐపీఎల్ 2026 వేలంలో తనను ఎవరూ కొనలేదన్న కోపాన్ని న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డెవాన్ కాన్వే మైదానంలో చూపించాడు. డిసెంబర్ 16న అబుదాబిలో జరిగిన వేలంలో ఏ ఫ్రాంచైజీ కాన్వేను కొనుగోలు చేయకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే ఆ అవమానాన్ని మనసులో పెట్టుకున్నాడో ఏమో గానీ, వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడో టెస్టులో పరుగుల విధ్వంసం సృష్టించాడు. ఒకే మ్యాచ్‌లో ఏకంగా 327 పరుగులు చేసి ప్రపంచ క్రికెట్ దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. ఐపీఎల్ ఆడేది వైట్ బాల్‌తో కావచ్చు, కానీ తను ఏ ఫార్మాట్‌లోనైనా చెలరేగగలనని కాన్వే ఈ ఇన్నింగ్స్‌తో నిరూపించాడు.ఈ మ్యాచ్‌లో కాన్వే బ్యాటింగ్ చూస్తుంటే టెస్ట్ ఆడుతున్నాడా లేక టీ20 ఆడుతున్నాడా అనే అనుమానం కలిగింది. రెండు ఇన్నింగ్స్‌లు కలిపి మొత్తం 42 ఫోర్లు, సిక్సర్లతో విండీస్ బౌలర్లను చితక్కొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో 367 బంతులు ఎదుర్కొన్న కాన్వే, 31 ఫోర్లతో 227 పరుగులు చేసి డబుల్ సెంచరీ పూర్తి చేశాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే జోరును కొనసాగిస్తూ 139 బంతుల్లో 3 సిక్సర్లు, 8 ఫోర్ల సహాయంతో సరిగ్గా 100 పరుగులు చేసి సెంచరీ మార్కును అందుకున్నాడు. అంటే ఒకే టెస్టులో డబుల్ సెంచరీ, సెంచరీ సాధించి అరుదైన ఫీట్ నమోదు చేశాడు.ఈ అద్భుత ప్రదర్శనతో డెవాన్ కాన్వే చరిత్ర సృష్టించాడు. ఒకే టెస్టు మ్యాచ్‌లో డబుల్ సెంచరీ, సెంచరీ సాధించిన తొలి న్యూజిలాండ్ బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ప్రపంచ టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధించిన 10వ బ్యాటర్‌గా నిలిచాడు. కాన్వే కెరీర్‌లో ఇది 6వ, 7వ సెంచరీలు కావడం విశేషం. అంతేకాకుండా, తొలి ఇన్నింగ్స్‌లో చేసిన 227 పరుగులు అతడి టెస్ట్ కెరీర్‌లోనే అత్యధిక స్కోరు. గతంలో తన అరంగేట్రం మ్యాచ్‌లోనే చేసిన 200 పరుగుల రికార్డును ఇన్నాళ్లకు కాన్వే అధిగమించాడు.ఐపీఎల్ వేలంలో అమ్ముడుపోని ఆటగాళ్లలో కాన్వే పేరు ఉండటం ఒక ఎత్తు అయితే, వేలం ముగిసిన వెంటనే ఇలాంటి విశ్వరూపం చూపించడం మరో ఎత్తు. తనను తీసుకోని జట్లకు తన విలువేంటో ఈ పరుగుల వరదతో అర్థమయ్యేలా చెప్పాడు. కాన్వే ఫామ్ చూస్తుంటే, సీజన్ మధ్యలో ఏదైనా జట్టుకు ఆటగాడు అవసరమైతే కచ్చితంగా అందరి కళ్లు ఇతడిపైనే ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి కాన్వే సృష్టించిన ఈ టెస్ట్ తుఫాను సోషల్ మీడియాలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# సిబిల్ స్కోర్ తక్కువుందా 500 నుంచి 750కి పెరగాలంటే ఇలా చేస్తే చాలు




చాలా మంది ప్రతి నెల తమ ఈఎంఐలు, క్రెడిట్ కార్డ్ బిల్లులు సకాలంలోనే చెల్లిస్తారు. అయినా తమ క్రెడిట్ స్కోరు పెరగడం లేదని.. 500 లేదా 600 దగ్గరే ఆగిపోయిందని ఆందోళన చెందుతుంటారు. అసలు సమస్య చెల్లింపుల్లో మాత్రమే లేదు.. మనకు తెలియకుండా చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లలో దాగి ఉంది. మీ క్రెడిట్ స్కోర్‌ను దెబ్బతీసే ఆ 5 ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.గడువు దాటాక కడుతున్నారా?: ఒక రోజు ఆలస్యమైతే ఏమవుతుందిలే అనుకోవడం పెద్ద పొరపాటు. మీరు డ్యూ డేట్ దాటిన తర్వాత కట్టే ప్రతి రూపాయి మీ క్రెడిట్ రిపోర్ట్‌లో ఆలస్య చెల్లింపుగా నమోదవుతుంది. ఇది మీ స్కోర్‌పై శాశ్వత ముద్ర వేస్తుంది. దీనికి పరిష్కారం ఆటో-డెబిట్ ఆప్షన్ పెట్టుకోవడం.గడువు దాటాక కడుతున్నారా?: ఒక రోజు ఆలస్యమైతే ఏమవుతుందిలే అనుకోవడం పెద్ద పొరపాటు. మీరు డ్యూ డేట్ దాటిన తర్వాత కట్టే ప్రతి రూపాయి మీ క్రెడిట్ రిపోర్ట్‌లో ఆలస్య చెల్లింపుగా నమోదవుతుంది. ఇది మీ స్కోర్‌పై శాశ్వత ముద్ర వేస్తుంది. దీనికి పరిష్కారం ఆటో-డెబిట్ ఆప్షన్ పెట్టుకోవడం.క్రెడిట్ కార్డు ఫుల్: మీ కార్డు లిమిట్ లక్ష రూపాయలు ఉంటే.. మీరు అందులో రూ.70,000 - రూ.80,000 ఖర్చు చేస్తున్నారా? మీరు మొత్తం బిల్లు కడుతున్నప్పటికీ లిమిట్‌లో 30శాతం కంటే ఎక్కువ వాడితే బ్యాంకులు మిమ్మల్ని ఆర్థిక ఒత్తిడిలో ఉన్న కస్టమర్‌గా పరిగణిస్తాయి. మీ వినియోగాన్ని 30 శాతం లోపే ఉంచుకుంటే స్కోరు వేగంగా పెరుగుతుంది.క్రెడిట్ కార్డు ఫుల్: మీ కార్డు లిమిట్ లక్ష రూపాయలు ఉంటే.. మీరు అందులో రూ.70,000 - రూ.80,000 ఖర్చు చేస్తున్నారా? మీరు మొత్తం బిల్లు కడుతున్నప్పటికీ లిమిట్‌లో 30శాతం కంటే ఎక్కువ వాడితే బ్యాంకులు మిమ్మల్ని ఆర్థిక ఒత్తిడిలో ఉన్న కస్టమర్‌గా పరిగణిస్తాయి. మీ వినియోగాన్ని 30 శాతం లోపే ఉంచుకుంటే స్కోరు వేగంగా పెరుగుతుంది.సెటిల్‌మెంట్ ట్యాగ్: గతంలో ఏదైనా లోన్ కట్టలేక బ్యాంకుతో సెటిల్‌మెంట్ చేసుకున్నారా..? సెటిల్‌మెంట్ అంటే బ్యాంకు తన బాకీలో కొంత వదులుకుందని అర్థం. ఇది మీ రిపోర్ట్‌లో %ూవ్‌ శ్రీవం% అని కనిపిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో కొత్త లోన్లు రావడం కష్టమవుతుంది. పాత బకాయిలను పూర్తిగా క్లియర్ చేసి ఐబవం తీసుకోవడం ఉత్తమం.సెటిల్‌మెంట్ ట్యాగ్: గతంలో ఏదైనా లోన్ కట్టలేక బ్యాంకుతో సెటిల్‌మెంట్ చేసుకున్నారా..? సెటిల్‌మెంట్ అంటే బ్యాంకు తన బాకీలో కొంత వదులుకుందని అర్థం. ఇది మీ రిపోర్ట్‌లో అని కనిపిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో కొత్త లోన్లు రావడం కష్టమవుతుంది. పాత బకాయిలను పూర్తిగా క్లియర్ చేసి తీసుకోవడం ఉత్తమం.పదే పదే అప్లై: మీరు లోన్ లేదా కార్డు కోసం దరఖాస్తు చేసిన ప్రతిసారీ బ్యాంక్ మీ రిపోర్ట్‌ను తనిఖీ చేస్తుంది. దీన్ని హార్డ్ ఎంక్వైరీ అంటారు. తక్కువ కాలంలో ఎక్కువ బ్యాంకుల చుట్టూ తిరిగితే, మీకు డబ్బు అత్యవసరంగా అవసరమని భావించి బ్యాంకులు మీ అప్లికేషన్‌ను రిజెక్ట్ చేస్తాయి. ఇది మీ స్కోర్‌ను మరింత తగ్గిస్తుంది.పదే పదే అప్లై: మీరు లోన్ లేదా కార్డు కోసం దరఖాస్తు చేసిన ప్రతిసారీ బ్యాంక్ మీ రిపోర్ట్‌ను తనిఖీ చేస్తుంది. దీన్ని హార్డ్ ఎంక్వైరీ అంటారు. తక్కువ కాలంలో ఎక్కువ బ్యాంకుల చుట్టూ తిరిగితే, మీకు డబ్బు అత్యవసరంగా అవసరమని భావించి బ్యాంకులు మీ అప్లికేషన్‌ను రిజెక్ట్ చేస్తాయి. ఇది మీ స్కోర్‌ను మరింత తగ్గిస్తుంది.క్రెడిట్ మిక్స్: కేవలం పర్సనల్ లోన్లు మాత్రమే ఉండటం కంటే.. సెక్యూర్డ్, అన్‌సెక్యూర్డ్ లోన్ల మిశ్రమం ఉంటే మీ ప్రొఫైల్ బలంగా ఉంటుంది. అసలు లోన్లే లేకపోయినా క్రెడిట్ హిస్టరీ లేక స్కోరు పెరగదు.క్రెడిట్ మిక్స్: కేవలం పర్సనల్ లోన్లు మాత్రమే ఉండటం కంటే.. సెక్యూర్డ్, అన్‌సెక్యూర్డ్ లోన్ల మిశ్రమం ఉంటే మీ ప్రొఫైల్ బలంగా ఉంటుంది. అసలు లోన్లే లేకపోయినా క్రెడిట్ హిస్టరీ లేక స్కోరు పెరగదు

# మీ సొంతింటి కలను నిజం చేసే బ్యాంకులు ఇవే..!

## అది కూడా అతి తక్కువ వడ్డీకి




సొంత ఇల్లు కలను నెరవేర్చుకోవడానికి తక్కువ వడ్డీతో గృహ రుణాలు ఇచ్చే బ్యాంకుల వివరాలు ఇక్కడ ఉన్నాయి. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటివి తక్కువ వడ్డీ రేట్లతో అందిస్తున్నాయి. సొంత ఇల్లు కలిగి ఉండటం ప్రతి ఒక్కరి కల. అద్దె ఇళ్లలో నివసించే వారికి సొంత ఇల్లు ఉండాలనే కోరిక ఉంటుంది. అయితే చాలా మంది నిల్లు నిర్మించుకోవడానికి, లేదా కొనుగోలు చేయడానికి బ్యాంకుల లోను తీసుకుంటూ ఉంటారు. అలా లోన్ తీసుకొని ఇల్లు కొనాలి, కట్టుకొవాలి అని ఆలోచిస్తున్న వారికి ఓ గుడ్‌న్యూస్. అతి తక్కువ వడ్డీకే హోమ్ లోన్ ఇస్తున్న బ్యాంకులు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం.సొంత ఇల్లు కలిగి ఉండటం ప్రతి ఒక్కరి కల. అద్దె ఇళ్లలో నివసించే వారికి సొంత ఇల్లు ఉండాలనే కోరిక ఉంటుంది. అయితే చాలా మంది నిల్లు నిర్మించు కోవడానికి, లేదా కొనుగోలు చేయడానికి బ్యాంకుల లోను తీసుకుంటూ ఉంటారు. అలా లోన్ తీసుకొని ఇల్లు కొనాలి, కట్టుకొవాలి అని ఆలో చిస్తున్న వారికి ఓ గుడ్‌న్యూస్. అతి తక్కువ వడ్డీకే హోమ్ లోన్ ఇస్తున్న బ్యాంకులు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం..సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా.. మీరు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి దాదాపు 30 సంవ్సరాల టైమ్ పిరియడ్‌తో హోమ్ లోన్ తీసుకోవచ్చు. దీని ప్రాసెసింగ్ ఫీజు రూ.20,000 కంటే తక్కువ. దీనిలో బ్యాంకు ఉద్యోగస్తులకు ఇంటి విలువలో 90 శాతం వరకు రుణాలు అందించగలదు. వ్యాపారం చేసే వ్యక్తులకు ఇంటి విలువలో 80 శాతం వరకు రుణాలు ఇస్తారు. ఇక్కడ గృహ రుణాలు సంవత్సరానికి 7.35 శాతం వడ్డీ రేటుతో అందుబాటులో ఉన్నాయి.సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. మీరు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి దాదాపు 30 సంవత్సరాల టైమ్ పిరియడ్‌తో హోమ్ లోన్ తీసుకోవచ్చు. దీని ప్రాసెసింగ్ ఫీజు రూ.20,000 కంటే తక్కువ. దీనిలో బ్యాంకు ఉద్యోగస్తులకు ఇంటి విలువలో 90 శాతం వరకు రుణాలు అందించగలదు. వ్యాపారం చేసే వ్యక్తులకు ఇంటి విలువలో 80 శాతం వరకు రుణాలు ఇస్తారు. ఇక్కడ గృహ రుణాలు సంవత్సరానికి 7.35 శాతం వడ్డీ రేటుతో అందుబాటులో ఉన్నాయి.బ్యాంక్ ఆఫ్ ఇండియా.. మీరు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి గృహ రుణం తీసుకుంటుంటే, మీకు 30 సంవత్సరాల కాలానికి రుణం లభిస్తుంది. మీరు రూ.5 కోట్ల వరకు రుణం తీసుకోవచ్చు. ఈ బ్యాంక్ మీ ఆస్తి విలువలో 90 శాతం వరకు రుణం ఇస్తుంది. వడ్డీ రేటు సంవత్సరానికి 7.35 శాతం వరకు ఉంటుంది.బ్యాంక్ ఆఫ్ ఇండియా.. మీరు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి గృహ రుణం తీసుకుంటుంటే, మీకు 30 సంవత్సరాల కాలానికి రుణం లభిస్తుంది. మీరు రూ.5 కోట్ల వరకు రుణం తీసుకోవచ్చు. ఈ బ్యాంక్ మీ ఆస్తి విలువలో 90 శాతం వరకు రుణం ఇస్తుంది. వడ్డీ రేటు సంవత్సరానికి 7.35 శాతం వరకు ఉంటుంది.బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర గృహ రుణ కాలపరిమితి 30 సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ బ్యాంక్ గృహ రుణాలపై వడ్డీ రేటు సంవత్సరానికి 7.10 శాతం నుండి ప్రారంభమవుతుంది. ఇది మంచి స్కోరు ఉన్న కస్టమర్లకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. చాలా సందర్భాలలో, ఈ బ్యాంక్ ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేయదు. మహిళా కస్టమర్లు, రక్షణ సిబ్బంది కూడా వడ్డీ రేటుపై అదనంగా 0.05 శాతం తగ్గింపు పొందవచ్చు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర గృహ రుణ కాలపరిమితి 30 సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ బ్యాంక్ గృహ రుణాలపై వడ్డీ రేటు సంవత్సరానికి 7.10 శాతం నుండి ప్రారంభమవుతుంది. ఇది మంచి %జ×దీ×ూ% స్కోరు ఉన్న కస్టమర్లకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. చాలా సందర్భాలలో, ఈ బ్యాంక్ ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేయదు. మహిళా కస్టమర్లు, రక్షణ సిబ్బంది కూడా వడ్డీ రేటుపై అదనంగా 0.05 శాతం తగ్గింపు పొందవచ్చు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణం 7.35 శాతం వార్షిక వడ్డీ రేటుకు లభిస్తుంది. దీనిని 30 సంవత్సరాల కాలానికి తీసుకోవచ్చు. ఈ రుణాన్ని ఇంటి కొనుగోలు, ఇంటి పునరుద్ధరణ లేదా మరమ్మత్తు కోసం ఉపయోగించవచ్చు. బ్యాంకు ఇంటి ధరలో 90 శాతం వరకు రుణాలను అందిస్తుంది. ఇది ప్రధానమంత్రి గృహనిర్మాణ పథకానికి కూడా మద్దతు ఇస్తుంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణం 7.35 శాతం వార్షిక వడ్డీ రేటుకు లభిస్తుంది. దీనిని 30 సంవత్సరాల కాలానికి తీసుకోవచ్చు. ఈ రుణాన్ని ఇంటి కొనుగోలు, ఇంటి పునరుద్ధరణ లేదా మరమ్మత్తు కోసం ఉపయోగించవచ్చు. బ్యాంకు ఇంటి ధరలో 90 శాతం వరకు రుణాలను అందిస్తుంది. పథకానికి కూడా మద్దతు ఇస్తుంది.

# ఆర్‌బీఐ మరో బిగ్ డెసిషన్ ఈఎంఐలు, లోన్లు, క్రెడిట్ కార్డులకు కొత్త రూల్స్




క్రెడిట్ స్కోర్ ఆర్థికపరంగా ఎంత ముఖ్యమనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మీరు ఫైనాన్షియల్‌గా ఎలా ఉన్నారనేది మీ క్రెడిట్ రిపోర్టును చూస్తే తెలిసిపోతుంది. మీ ఆర్థిక పరిస్థితిని క్రెడిట్ రిపోర్టుతో ఎవరైనా అంచనా వేయవచ్చు. లోన్లు, క్రెడిట్ కార్డు పొందాలనుకునేవారికి సిబిల్ స్కోర్ అనేది అత్యంత ముఖ్యం. ఇప్పుడు క్రెడిట్ రిపోర్ట్‌కు సంబంధించి ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి వారానికి ఒకసారి బ్యాంకులు, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు క్రెడిట్ రిపోర్ట్ డేటాను సిబిల్ బ్యూర్‌కు అందించాల్సి ఉంటుంది. గతంలో ఉన్న నిబంధనల్లో ఇప్పుడు మార్పులు చేసింది. కొత్త నిబంధనలు వచ్చే ఏడాది జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి.ఒక నెల నుంచి వారం వరకు..గతంలో నెలకు ఒకసారి బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలు నెలకు ఒకసారి మాత్రమే కస్టమర్ల క్రెడిట్ రిపోర్టును అప్డేడ్ చేసి బ్యూరోకు పంపించాల్సి ఉండేది. కానీ ఈ ఏడాది జనవరి 1 నుంచి దానిని 15 రోజులకు మార్చారు. 15 రోజులకు ఒకసారి క్రెడిట్ రిపోర్ట్ అప్డేట్ చేసేలా ఆర్బీఐ ఆదేశాలిచ్చింది. ఇక వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి వారానికి ఒకసారి డేటాను ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల మోసాల గుర్తింపును మెరుగుపర్చడం, వినియోగదారులకు ఖచ్చితమైన సమాచారం అందుతుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. తాజాగా విడుదల చేసిన క్రెడిట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టింగ్ డైరెక్షన్స్,2025 మసాయిదా సవరణలో ఈ మార్పులను ఆర్బీఐ విడుదల చేసింది.

# నేను 21 ఏళ్లకే వచ్చేసాను కానీ కరెక్ట్ ఏజ్ ఇదే



స్వప్న సినిమాస్ అప్ కమింగ్ మూవీ 'ఛాంపియన్' ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణ లో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. మిక్కీ జే మేయర్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో రోషన్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో రామ్ చరణ్ గారు మిమ్మల్ని చాలా ప్రశంసించారు కదా.. ఎలా అనిపించింది.? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ.. చాలా ఆనందంగా ఉంది. చరణ్ అన్న నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. నా గురించి మా సినిమా గురించి టీం గురించి ఆయన చాలా బాగా మాట్లాడారు. నిజంగా చాలా సంతోషంగా ఉంది. 1948లో జరిగే కథ ఇది.. యాక్షన్ డ్రామా వార్ అన్ని చాలా గ్రాండ్ గా ఉంటాయి. చరిత్రలో బైరాన్ పల్లి గురించి చాలామందికి తెలుసు. అందులో మైఖేల్ అనే ఒక ఫిక్షనల్ క్యారెక్టర్ ని క్రియేట్ చేసి ఈ కథని ప్రజెంట్ చేయడం జరిగింది. నేను మామూలుగా తెలుగు మాట్లాడతాను. అయితే ఈ క్యారెక్టర్ ప్రాపర్ హైదరాబాది. ఆ యాస స్పష్టంగా నేర్చుకోవడం జరిగింది. మా డైరెక్టర్ హెల్ప్ తో పాటు వర్క్ షాప్స్ కూడా చేశాం అన్నారు రోషన్.నిజానికి హీరోలందరూ 25 ఏళ్లు ఏజ్ లోనే వస్తారు. నేను 21 ఏళ్లకే వచ్చేసాను. బ్రేక్ లాగా అనిపిస్తుంది కానీ కరెక్ట్ ఏజ్ ఇదే. కం బ్యాక్ ఇవ్వడానికి ఇదే కరెక్ట్ ఏజ్. ఈ గ్యాప్ తీసుకోవడం కూడా కంప్లీట్ గా నా నిర?యమే. యాక్టింగ్ అంటే చాలా హ్యూమన్ ఎమోషన్స్ తెలియాలి. దానికి ఒక మెచ్యూరిటీ కావాలి. ఈ మూడేళ్లలో చాలా ట్రావెల్ చేశాను. చాలా నేర్చుకున్నాను. ఈ మూడేళ్లు చాలా హ్యాపీగా జరిగింది. ఇండియాకి స్వతంత్రం వచ్చిన తర్వాత ఇంకా హైదరాబాద్ కి స్వతంత్రం రాని రోజుల్లో జరిగిన కథ ఇది. మా డైరెక్టర్ గారు అన్ని రిఫరెన్సులు ఇచ్చారు. స్వప్న గారు చాలా పర్టికులర్ గా ఉంటారు. డైరెక్టర్ గారు, స్వప్న గారు, ఆర్ట్ డైరెక్టర్ తోట గారు ప్రతిదీ రీసెర్చ్ చేశారు. ఆ కాలంలో ఎలా ఉండేవారు డైరెక్టర్ గారు ప్రతీది కేర్ తీసుకుని చేశారు. ఈ సినిమా కోసం చాలా వర్క్ షాపులు కూడా చేశాము. ఇందులో అదుతేమైన డ్రామా ఉంది. ప్రతి దానికి ఒక కనెక్షన్ ఉంటుంది. హాలీవుడ్ లో స్పైడర్ మాన్ లాంటి సినిమాలు దాదాపు 3000 కోట్లు పెట్టి తీస్తారు కానీ అందులో ఒక కొత్త నటుడు ఉంటాడు. ఖర్చు పెట్టేది సినిమా మీద. ఉంది కాబట్టే అంత పెట్టారు. ఒత్తిడి ఉంటుంది. అయితే నేను ద ృష్టి పెట్టాల్సింది యాక్టింగ్ పైనే. నేనొక్కడినే కాదు బైరాన్ పల్లి గ్రామంలో ప్రతి క్యారెక్టర్ కి ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ కి ఒక ప్రారంభం ముగింపు ఉంటుంది. ఇక తర్వాత సినిమాల గురించి మాట్లాడుతూ.. ఈసారి ఎక్కువ గ్యాప్ లేకుండా కనీసం రెండు సంవత్సరాలకి మూడు సినిమాలు చేయాలని అనుకుంటున్నాను అని చెప్పుకొచ్చారు రోషన్.

# రవితేజ నా భర్త ఫ్యాన్స్‌కు షాక్ ఇచ్చిన హీరోయిన్!

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయన స్క్రీన్ మీద కనిపిస్తే పూనకాలు వచ్చే ఫ్యాన్స్ కోట్లాది మంది




ఉన్నారు. అయితే, తాజాగా ఒక స్టార్ హీరోయిన్ అందరి ముందూ స్టేజ్ మీద నిలబడి.. "రవితేజ నా భర్త" అంటూ బాంబు పేల్చింది. ఈ మాట వినగానే అక్కడ ఉన్న వారందరితో పాటు సోషల్ మీడియాలో నెటిజన్లు కూడా ఒక్కసారిగా అవాక్కయ్యారు. అసలు రవితేజకు ఆ హీరోయిన్ భార్య కావడం ఏంటి? వీరిద్దరి మధ్య అసలేం జరుగుతోంది? అని అంతా ఆరా తీయడం మొదలుపెట్టారు.అయితే, ఇక్కడ ఒక చిన్న ట్విస్ట్ ఉంది. రవితేజను నా భర్త అని సంబోధించింది మరెవరో కాదు.. 'ఖిలాడి' బ్యూటీ డింపుల్ హయాతి! రవితేజ హీరోగా నటిస్తున్న తాజా సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఈ సినిమాకు సంబంధించిన ప్రెస్ మీట్ ఇటీవల ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డింపుల్ మాట్లాడుతూ.. తన పాత్ర గురించి వివరిస్తూ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ సినిమాలో ఆమె రవితేజకు భార్యగా నటిస్తోంది. "సినిమాలో ఆయన నా భర్త.. ఆ పాత్ర పరంగానే నేను అలా అన్నాను" అని క్లారిటీ ఇవ్వడంతో అంతా నవ్వుకున్నారు.ఈ సందర్భంగా డింపుల్ హయాతి రవితేజపై ప్రశంసల జల్లు కురిపించింది. గతంలో ఆయనతో కలిసి 'ఖిలాడి' సినిమాలో నటించిన డింపుల్, మళ్ళీ ఈ సినిమాలో జోడీ కట్టడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. రవితేజ గారితో పని చేయడం అంటే సెట్‌లో ఎనర్జీ లెవల్స్ ఎప్పుడూ పీక్స్‌లో ఉంటాయని, ఆయన టైమింగ్ మరియు డెడికేషన్ తనను ఎంతో ఇన్‌స్పైర్ చేస్తాయని ఆమె చెప్పుకొచ్చింది.'భర్త మహాశయులకు విన్నప్తి' సినిమా ఒక అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతోంది. భార్యాభర్తల మధ్య ఉండే చిన్న చిన్న గొడవలు, సరదాలు మరియు భావోద్వేగాలను ఈ సినిమాలో దర్శకుడు ఎంతో హ ృద్యంగా చూపించబోతున్నారట. రవితేజ మార్క్ కామెడీ మరియు డింపుల్ గ్లామర్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.మొత్తానికి "రవితేజ నా భర్త" అంటూ డింపుల్ చేసిన కామెంట్స్ కేవలం సినిమా ప్రమోషన్లలో భాగంగా మరియు తన పాత్ర ప్రాముఖ్యతను చెప్పడానికి చేసినవే అని స్పష్టమైంది. రవితేజ గ్లామర్, డింపుల్ అందం.. వీరిద్దరి మధ్య సాగే ఈ ఫ్యామిలీ డ్రామా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి!

# 15 ఏళ్లకే హీరోయిన్‌గా ఎంట్రీ




గ్లామర్ ప్రపంచంలో దశాబ్ద కాలం పాటు హీరోయిన్‌గా నిలదొక్కుకోవడం అంటే సామాన్యమైన విషయం కాదు. ఏటా వందల మంది కొత్త భామలు వస్తున్నా, తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న నటి తమన్నా భాటియా. నేడు(డిసెంబర్? 21) ఆమె పుట్టినరోజు సందర్భంగా, ఒక సాధారణ ముంబై అమ్మాయి దక్షిణాది సినీపరిశ్రమలో స్టార్? హీరోయిన్?గా ఎలా ఎదిగిందో తెలుసుకుందాం.ముంబై టు హైదరాబాద్.తమన్నా 1989, డిసెంబర్ 21న ముంబైలో ఒక సింధీ కుటుంబంలో జన్మించింది. ఆమె తండ్రి సంతోష్ భాటియా డైమండ్ మర్చంట్. అయితే తమన్నాకు చిన్నప్పటి నుంచే కళల పట్ల ఆసక్తి ఉండేది. కేవలం 13 ఏళ్ల వయసులోనే ప ృథ్వీ థియేటర్‌లో నటనలో శిక్షణ పొందింది. ఆ పట్టుదలే ఆమెను 15 ఏళ్లకే 'చాంద్ సా రోషన్ చెహ్రా' సినిమాతో హీరోయిన్‌గా మార్చింది. ఆ తర్వాత 'శ్రీ' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైనా, మొదట్లో ఆమెకు అంతగా గుర్తింపు రాలేదు. కానీ ఓటమిని అంగీకరించని నైజం ఆమెను 'మిల్కీ బ్యూటీ'గా మార్చింది.సంఖ్యాశాస్త్రంపై నమ్మకంతో పేరు మార్పు.చాలా మందికి తెలియని విషయం ఏంటంటే, తమన్నా తన కెరీర్ ఆరంభంలో వరుస పరాజయాలను ఎదుర్కొంది. ఆ సమయంలోనే న్యూమరాలజీని నమ్మి తన పేరులోని అక్షరాలను మార్చుకుంది. గా మారింది. ఆశ్చర్యకరంగా ఆ తర్వాతే ఆమెకు 'హ్యాపీ డేస్' వంటి భారీ హిట్ లభించింది. అప్పటి నుండి ఆమె వెనుదిరిగి చూసుకోలేదు.తమన్నా తన వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచేది. కానీ గత ఏడాదిగా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో ఆమె సీరియస్ రిలేషన్‌లో ఉన్నట్లు స్వయంగా ప్రకటించింది. "విజయ్ నా హ్యాపీ ప్లేస్" అని ఆమె చెప్పిన మాటలు నెట్టింట వైరల్ అయ్యాయి. కానీ ప్రస్తుతం వాళ్లిద్దరూ బ్రేకప్? చేసుకున్నట్లు టాక్?. గతంలో ఒక క్రికెటర్‌తో లేదా బిజినెస్‌మెన్‌తో పెళ్లి అంటూ వచ్చిన రూమర్లన్నింటికీ ఆమె తన పనితోనే సమాధానం చెప్పింది. ఆమెకు వంట చేయడం కంటే తినడం ఇష్టమని, ముఖ్యంగా చాక్లెట్లు అంటే ప్రాణమని చెబుతుంటుంది.కేవలం సినిమాలే కాదు, తమన్నా ఒక సక్సెస్‌ఫుల్ బిజినెస్ ఉమెన్ కూడా. ఆమెకు 'వైట్ అండ్ గోల్డ్' అనే జ్యువెలరీ బ్రాండ్ ఉంది. తన తండ్రి డైమండ్ బిజినెస్‌లో ఉన్న అనుభవంతో ఆమె ఈ వ్యాపారాన్ని కూడా విజయవంతంగా నడిపిస్తోంది. వెండితెరపైనే కాదు, రియల్ లైఫ్ లోనూ ఆమె ఒక 'బాస్ లేడీ' అని నిరూపించుకుంది. అబ్బాయిల కలల రాకుమారిగా తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న తమన్నా భాటియా.. భవిష్యత్తులో మరిన్ని విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించాలని కోరుకుంటూ.. హ్యాపీ బర్త్ డే మిల్కీ బ్యూటీ!

# అప్పుడు తినడానికి తిండి లేక అలమటించింది ఇప్పుడు కోట్లల్లో రెమ్యునరేషన్



సినిమా ఇండస్ట్రీలో ముద్దుగుమ్మల డిమాండ్ రోజు రోజుకు పెరిగిపోతుంది. సీనియర్ హీరోయిన్స్ తో పాటు యంగ్ హీరోయిన్స్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఇప్పుడు ఒకొక్కరు కోట్ల రూపాయిలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. హీరోయిన్స్‌గానే కాదు స్పెషల్ సాంగ్స్‌లోనూ నటిస్తూ కోట్లు డిమాండ్ చేస్తున్నారు. స్టార్ డమ్‌ను బట్టి రెమ్యునరేషన్ అందుకుంటున్నారు అందాల భామలు.అలాగే పై ఫొటోలో కనిపిస్తున్న ముద్దుగుమ్మ కూడా.. చాలా మందిలానే ఈ చిన్నది కూడా ఇండస్ట్రీకి రాక ముందు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. పడరాని పాట్లు పడింది. మొత్తానికి సక్సెస్ అయ్యింది. ఇప్పుడు కోట్లల్లో రెమ్యునరేషన్ అందుకుంటుంది. ఇంతకూ ఈ బ్యూటీ ఎవరో తెలుసా.? తన అందంతో దేశాన్నే ఊపేసింది ఆమె.అలాగే పై ఫొటోలో కనిపిస్తున్న ముద్దుగుమ్మ కూడా.. చాలా మందిలానే ఈ చిన్నది కూడా ఇండస్ట్రీకి రాక ముందు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. పడరాని పాట్లు పడింది. మొత్తానికి సక్సెస్ అయ్యింది. ఇప్పుడు కోట్లల్లో రెమ్యునరేషన్ అందుకుంటుంది. ఇంతకూ ఈ బ్యూటీ ఎవరో తెలుసా.? తన అందంతో దేశాన్నే ఊపేసింది ఆమె.చూడచక్కని రూపంతో ఆకట్టుకునే ఆ భామ డాన్స్‌ల్లో తోపు.. అందంలో అప్సరస.. ఆమె ఎవరో గుర్తుపట్టారా.? స్టేజ్‌పై ఆమె డాన్స్ చేస్తే అలా చూస్తూ ఉండిపోవాల్సిందే. ఆ బ్యూటీ మన రెబల్ స్టార్ ప్రభాస్‌తో ఆడిపాడింది. ఇంతకూ ఆమె మరెవరో కాదు బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి. బాలీవుడ్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది నోరా ఫతేహి. అందాల భామ నోరా ఫతేహికి దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ అమ్మడు.చూడచక్కని రూపంతో ఆకట్టుకునే ఆ భామ డాన్స్‌ల్లో తోపు.. అందంలో అప్సరస.. ఆమె ఎవరో గుర్తుపట్టారా.? స్టేజ్‌పై ఆమె డాన్స్ చేస్తే అలా చూస్తూ ఉండిపోవాల్సిందే. ఆ బ్యూటీ మన రెబల్ స్టార్ ప్రభాస్‌తో ఆడిపాడింది. ఇంతకూ ఆమె మరెవరో కాదు బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి. బాలీవుడ్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది నోరా ఫతేహి. అందాల భామ నోరా ఫతేహికి దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ అమ్మడు.నోరా ఫతేహి ఎక్కడ ఉన్నా ఆ వైబ్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. నోరా ఇండస్ట్రీలోకి రాక ముందు చాలా సవాళ్ళను ఎదుర్కొంది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలని చాలా ప్రయత్నాలు చేసింది ఈ బ్యూటీ. అలాగే సినీ స్టూడియోల చుట్టూ తిరిగింది. ఎన్నో ఆడిషన్స్ ఇచ్చింది. కెనడా నుంచి చేతిలో రూ. 5వేలతో ఇండియాలో అడుగుపెట్టిందట నోరా.నోరా ఫతేహి ఎక్కడ ఉన్నా ఆ వైబ్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. నోరా ఇండస్ట్రీలోకి రాక ముందు చాలా సవాళ్ళను ఎదుర్కొంది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలని చాలా ప్రయత్నాలు చేసింది ఈ బ్యూటీ. అలాగే సినీ స్టూడియోల చుట్టూ తిరిగింది. ఎన్నో ఆడిషన్స్ ఇచ్చింది. కెనడా నుంచి చేతిలో రూ. 5వేలతో ఇండియాలో అడుగుపెట్టిందట నోరా.అవకాశాల కోసం చెప్పులు అరిగేలా తిరిగిందట. కడుపు నింపుకోవడానికి ఒక్క గుడ్డు, ఒక్క బ్రెడ్ మాత్రమే తినేదట అప్పట్లో.. ఇప్పుడు ఆమె ఓ స్టార్.. స్పెషల్ సాంగ్స్ కు కేరాఫ్ అడ్రస్. 5 నిమిషాల సాంగ్ కోసం రూ. రెండు కోట్లకు పైగా వసూల్ చేస్తుంది. అలాగే ఈ చిన్నదాని ఆస్తిపాస్తులు రూ. 50కోట్లకు పైనే ఉన్నాయట. అలాగే సోషల్ మీడియాలోనూ ఈ బ్యూటీ తెగ సందడి చేస్తుంది.అవకాశాల కోసం చెప్పులు అరిగేలా తిరిగిందట. కడుపు నింపుకోవడానికి ఒక్క గుడ్డు, ఒక్క బ్రెడ్ మాత్రమే తినేదట అప్పట్లో.. ఇప్పుడు ఆమె ఓ స్టార్.. స్పెషల్ సాంగ్స్ కు కేరాఫ్ అడ్రస్. 5 నిమిషాల సాంగ్ కోసం రూ. రెండు కోట్లకు పైగా వసూల్ చేస్తుంది. అలాగే ఈ చిన్నదాని ఆస్తిపాస్తులు రూ. 50కోట్లకు పైనే ఉన్నాయట. అలాగే సోషల్ మీడియాలోనూ ఈ బ్యూటీ తెగ సందడి చేస్తుంది.

# యంగ్ బ్యూటీ పేరు అడిగితే తడబడిన రామ్ చరణ్! ఎవరా బ్యూటీ



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటనలో ఎంత పవర్‌ఫుల్ అనిపిస్తారో, బయట అంత సైలెంట్‌గా, అమాయకంగా కనిపిస్తుంటారు. అయితే ఆయనకున్న ఒకే ఒక్క అలవాటు.. మనుషుల పేర్లు మర్చిపోవడం! అప్పుడెప్పుడో ప్రమోషన్స్ సమయంలో ఎన్టీఆర్ ఈ విషయాన్ని బయట పెట్టి చరణ్‌ను ఆటాడుకున్నారు. తాజాగా మరోసారి చరణ్ తన మార్క్ మతిమరుపును ప్రదర్శించి మరోసారి అందరినీ నవ్వించారు. హీరో శ్రీకాంత్ కొడుకు రోషన్ మేక నటించిన 'ఛాంపియన్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఈ సరదా సన్నివేశం చోటుచేసుకుంది.అసలేం జరిగింది?ఈ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామ్ చరణ్, సినిమా యూనిట్‌ను విష్ చేస్తూ స్పీచ్ ఇచ్చారు. ఈ క్రమంలో హీరోయిన్ గురించి ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు చరణ్ ఒక్కసారిగా ఆగిపోయారు. ఆమె పేరు అనస్వర రాజన్ అని గుర్తుకు రాక పక్కన ఉన్నవారిని అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో ఆయన మొహంలో కనిపించిన 'అయ్యో మర్చిపోయానే' అనే ఎక్స్‌ప్రెషన్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. సాధారణంగానే చరణ్ ఇలా పేర్లు మర్చిపోతుంటారని తెలిసిన మీమర్స్, దీనిపై రకరకాల మీమ్స్ వేస్తున్నారు."చరణ్ అన్నకు తన సినిమాల పేర్లు గుర్తున్నాయేమో గానీ, పక్కన ఉన్న హీరోయిన్ పేర్లు మాత్రం ఎప్పటికీ గుర్తుండవు!" అని ఒకరంటే, "ఎన్టీఆర్ ఎప్పుడో చెప్పారు.. చరణ్ తన పేరు కూడా మర్చిపోయి ఇంటర్వ్యూలో కూర్చుంటాడని.. ఇప్పుడు అది నిజమైంది!" అంటూ మరొకరు, "హీరోయిన్ అనస్వర అయితే.. చరణ్ మాత్రం 'నిశ్శబ్దం' అయిపోయారు! అంటూ ఇంకొకరు.. ఇలా సరదా మీమ్స్? నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.వాస్తవానికి చరణ్ ఎప్పుడూ ఏదో ఒక ఆలోచనలో ఉంటారని, అందుకే ఇలా పేర్లు గుర్తుకు రావని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. అయినా కూడా ఆ తడబాటును ఆయన కవర్ చేసే విధానం కూడా చాలా క్యూట్‌గా ఉంటుందని ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. "పేరు ఏదైతే ఏముంది అన్న.. నీ నవ్వు చాలు!" అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.ఏది ఏమైనా 'ఛాంపియన్' ఈవెంట్‌లో చరణ్ చేసిన ఈ సరదా పని సినిమాకు మంచి పబ్లిసిటీని తెచ్చిపెట్టింది. రోషన్ మేక హీరోగా, అనస్వర రాజన్ హీరోయిన్‌గా తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కాబోతోంది. మరి ఈ 'ఛాంపియన్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తాడో చూడాలి. రామ్?చరణ్?, జాన్వీకపూర్? జంటగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో భారీ అంచనాల నడుమ 'పెద్ది' సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే!

# హీరో శివ కార్తికేయన్ కారు ప్రమాదం



తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటన చెన్నై నగరంలోని మధ్య కైలాశ్ ప్రాంతంలో చోటుచేసుకుంది. భారీ ట్రాఫిక్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఒక్కసారిగా జరిగిన ఈ యాక్సిడెంట్‌తో అక్కడ కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. కొద్దిసేపట్లోనే ట్రాఫిక్‌ను క్లియర్ చేసి రాకపోకలను సజావుగా కొనసాగించారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే శివ కార్తికేయన్ కారు స్వల్పంగా దెబ్బతిన్నట్లు సమాచారంప్రమాదం జరిగిన అనంతరం రెండు కార్ల డ్రైవర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో శివ కార్తికేయన్ కూడా అక్కడే ఉండి పరిస్థితిని గమనించారు. ఈ ఘటనను అక్కడే ఉన్న కొంతమంది వాహనదారులు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేయగా, ఆ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇదిలా ఉండగా, 'రెమో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైన శివ కార్తికేయన్ ప్రస్తుతం కీలక సినిమాలతో బిజీగా ఉన్నారు. సుధా కొంగర దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పరాశక్తి' సినిమాతో సంక్రాంతి బరిలోకి దిగుతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీల నటిస్తోంది. తాజాగా ఈ ప్రమాద వార్త బయటకు రావడంతో అభిమానులు ఆందోళన చెందినా, ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊరట చెందుతున్నారు.


Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com